తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 339 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం మార్చి 17, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఆర్థిక వనరులు పెంచి.. పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**ఘనపూర్(స్టేషన్), 16(తెలుగు వెలుగు):** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని అన్నారు. హైదరాబాదుకు ధీటుగా



రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ. 6500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 800 కోట్లను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన వివరాలు 2లో

# తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది

- మంత్రి బండి సంజయ్


2లో

## ఒయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామని ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదంటూ అల్టిమేటం జారీ చేయడం,ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని, ఇది ప్రజాస్వామిక హక్కులపై ఒత్తిడి తీసుకురావాలనే కుట్ర అని వివరాలు 2లో



## తెలంగాణ వ్యాప్తంగా మండుతున్న ఎండలు..

**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం వివరాలు 2లో

## ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ప్రభుత్వ టెండర్ల ఖరారులో నాలుగు శాతం రిజర్వేషన్లు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కర్ణాటక క్యాబినెట్ కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ కొత్త సవరణలో ముస్లిం కాంట్రాక్టర్లకు టెండర్లలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ విదానంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "కర్ణాటకలో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల పనులు, హక్కులు రాజ్యాంగ హామీలను కాంగ్రెస్ లాక్కుంటోంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం రాజ్యాంగాన్ని స్పష్టంగా విస్మరించడమే. కాంగ్రెస్ వివరాలు 2లో



## బస్సులో సీటు కోసం.. బూట్లతో కొట్లాట!

**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. ఆధార్ కార్డు చూపిస్తే.. చాలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా ప్రయాణం చేసే అవకాశం లభించింది. అయితే ఈ పథకం అమలైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. కొన్ని బస్సుల్లో అయితే.. సీట్లు దొరకక ప్రయాణికులు తెగ ఇబ్బంది పడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ బస్సులో సీట్ల కోసం మహిళలు చెప్పులతో దాడి చేసుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.హకీంపేటకు చెందిన బస్సులో ముగ్గురు మహిళలు ఎక్కగా.. బొల్లారం స్టాప్ వద్ద ఇద్దరు మహిళల మధ్య సీటు విషయంలో గొడవ మొదలైంది. అయితే మరో మహిళ ఒక మహిళకు మద్ధతు ఇవ్వడంతో వాగ్వాదం పెరిగిపోయింది. మాటలు కాస్త ఒకరిపై ఒకరు బూట్లతో దాడి చేసుకొనే వరకూ పెరిగిపోయింది. కండక్టర్ వారిని ఆపడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో బొల్లరం పోలీస్ స్టేషన్‌లో కండక్టర్ ఈ ఘటనపై ఫిర్యాదు చేశాడు.

## డికె అరుణ ఇంట్లోకి చొరబడిన దుండగుడు

**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** బిజెపి ఎంపి డికె అరుణ ఇంట్లో కలకలం రేగింది. జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలోకి ఓ ఆగంతకుడు ప్రవేశించాడు. అర్ధరాత్రి మాస్కు, గ్లౌజులు ధరించి వచ్చిన దుండగుడు ఇంట్లో హాలు, కిచెన్‌లో ఉన్న కెమెరాలను ఆఫ్ చేశాడు. ఆ తర్వాత ఇంట్లోనే గంటన్నర పాటు ఉన్నాడు. అయితే ఆ సమయంలో డికె అరుణ ఇంట్లో లేరు..



ఎలాంటి దొంగతనమూ జరుగలేదు. దీంతో ఈ ఘటన వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా అని కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డికె అరుణ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో ఏవైనా క్లూస్ దొరుతాయా అని క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. ఎంపి డికె అరుణ తనపై కుట్ర చేస్తున్నారనే అనుమానంతో తన ఇంటకి భద్రత పెంచాలని కోరారు.

## 88 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):**రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ టాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నట్లు, ఇంఫాల్, గౌహతి మండలాల్లో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేసినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం వెల్లడించారు. భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం దర్యాప్తు దిశగా సంపూర్ణ దృక్పథానికి ప్రబల నిదర్శనం అని కూడా అమిత్ షా అన్నారు. డ్రగ్స్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 'డ్రగ్స్ మాఫియాపై దయాదాక్షిణ్యాలు ఏమీ ఉండవు. డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం దిశగా మోడీ ప్రభుత్వ ప్రస్థానాన్ని వేగవంతం చేస్తూ రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్, గౌహతి జోన్‌లలో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేశారు' అని అమిత్ షా 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. ఈ విజయానికి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి)కి హోమ్ శాఖ మంత్రి 'హృదయపూర్వక' అభినందనలు తెలియజేశారు.ఒక సమాచారం ఆధారంగా ఎన్‌సిబి ఇంఫాల్ జోన్ అధికారులు వివరాలు 2లో

## అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం



**అమెరికా,మార్చి 16(తెలుగు వెలుగు):** మధ్య, దక్షిణ అమెరికా వ్యాప్తంగా టోర్నడోలు, పెను గాలులు సృష్టించిన బీభత్సంలో ఇళ్లు ధ్వంసమయ్యాయి, పాఠశాలలు తుడిచిపెట్టుకునోయాయి,సెమీట్రాక్టర్ ట్రెయిలర్లు పల్టీకొట్టాయి. పెను తుపానుకు కనీసం 32 మంది వివరాలు 2లో

## 9 నెలలుగా అంతరిక్షంలో సునీతా విలియమ్స్


2లో

# తెలంగాణ వ్యాప్తంగా మండుతున్న ఎండలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చు. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. కాగా.. వచ్చే పది రోజుల్లో తెలంగాణలో కాస్త భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడబోతున్నట్టు తెలంగాణ వాతావరణ నిపుణలు చెప్తున్నారు.

# ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

బుజ్జగింపు రాజకీయాలు మత ఆధారిత ఉద్యోగ రిజర్వేషన్ల నుండి ఇప్పుడు ప్రభుత్వ టెండర్లలో రిజర్వేషన్ల వరకు ప్రమాద కరమైన ఉదాహరణను సృష్టిస్తు న్నాయి. ఈ మత ఆధారిత రిజర్వేషన్ అన్యాయ మే కాదు, రాజ్యాంగ విరుద్ధం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమే"నని కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో కూడా ఇలానే చేస్తారేమో అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి: హరీశ్‌రావు



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ తన పాలనలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని ఎంతో గౌరవించారని గుర్తు చేశారు.కెసిఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు. ఏకపక్షంగా వ్యవహరించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితమని చెప్పి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# 9 నెలలుగా అంతరిక్షంలో సునితా విలియమ్స్



**న్యూఢిల్లీ,మార్చి 16(తెలుగు వెలుగు):** అంతరిక్షంలో 8 రోజు ల ఉండేందుకు బయలుదేరిన నాసా వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విర్మోర్ అనూహ్యంగా కొన్ని సమస్యల కారణంగా ఏకంగా 9 నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకు పోయారు. మొత్తం మీదస్పేస్ ఎక్స్ డ్రాగాన్ అంతరిక్ష నౌక లో భూమికి రెండు మూడు రోజుల్లో తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు. అంతరిక్షంలో ఇంతకాలం ఉన్న సునితా విలియమ్స్ నాసా సంస్థ ఎంత మొత్తం చెల్లిస్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశం అయింది.నాసా సంస్థలో సునితా విలియమ్స్ జిఎస్ -15 పే గ్రేడ్ ఉద్యోగి. జనరల్ షెడ్యూల్ వ్యవస్థ ప్రకారం సమాఖ్య ఉద్యోగులలో ఇదే అత్యున్నత స్థాయి. నాసా నిబంధనల ప్రకారం వ్యోమగాములకు ఓవర్ టైమ్ జీతాలు ఏమీ ఉండవు.వారు కూడా ఇతర ఉద్యోగులతో సమానులే. భుమిలో అధికార పర్యటనకు వెళ్లినట్లుగానే అంతరిక్షంలో వారు గడిపిన సమయాన్ని పరిగణిస్తారని నాసా లో గతంలో వ్యోమగామిగా పనిచేసిన కాడీ కోల్ మాన్ తెలిపారు. ఇక్కడి మాదిరిగానే వారికి రోజువారీ జీతం చెల్లిస్తారు. అలాగే ఐఎస్ఎస్ లో వారి భోజనం, వసతి ఖర్చులను నాసా భరిస్తుంది. వారికి అదనంగా పరిహారంగా రోజువారీ స్టైఫండ్ – రోజుకు కేవలం 4 అమెరికా డాలర్లు,అంటే దాదాపు 347 రూపాయలు మాత్రమే ఇస్తారని కోల్ మాన్ వాషింగ్టన్ తెలిపారు. **సునితాకు వచ్చే జీతం ఎంత?** సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్ జిఎస్ -15 పేగ్రేడ్ ఉద్యోగులు. వారి వార్షిక బేసిక్ జీతం 125,133 డాలర్ల నుంచి 162-672 డాలర్లు మాత్రమే అంటే..సుమారు రూ. కోటీ 9లక్షల నుంచి కోటీ 41 లక్షల రూపాయల మధ్య పొందుతారు. ఇక ఐఎస్ ఎస్ లో 9 నెలల పాటు వారి యాత్ర పొడిగించినందువల్ల సునితకు, విల్మోర్ కు 93, 850 డాలర్ల నుంచి 122,004డాలర్ల మధ్య జీతం అందుకుంటారు. ఇన్సిడెన్షల్ పే కింద 1,148 డాలర్లతో సహా ఈ మిషన్ కోసం వారి మొత్తం సంపాదన 94,998 నుంచి 125,152 డాలర్లు ఉంటుందని అంచనా.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని, అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్‌ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం (1289) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల చెక్కును పంపిణీ చేశారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద రూ. వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. **ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు...** జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం నుంచి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం వేదిక వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యంతో, బంజారా కళాకారుల థింసాతో, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొని, సభనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ %ు% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది: మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదిఏమైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు.సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేసే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్సి ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్ష్యంతో పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్‌సి కవిత



**హైదరాబాద్,మార్చి 16(తెలుగు వెలుగు):** గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధులు ఆదివారం నాడు ఎంఎల్సీ కవితను కలిసి చర్చించారు. శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్సీ కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని,తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నెంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నెంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. టిజిపిఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్‌గా ప్రకటించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు ఎల్లాల దత్తాత్రేయ, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థులకు సరఫరా అవుతున్న భోజనంలో పురుగులు, బ్లేడ్లు లభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాంటి దారుణాలు, ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా విద్యార్థుల గొంతునొక్కే దారుణ చర్యలకు పాల్పడుతోందన్నారు. నిర్బంధ పాలనతో విద్యార్థులను అణచివేయాలనే ప్రభుత్వ యత్నాలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా నడిపించేందుకు చూస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కెటిఆర్ హెచ్చరించారు.**సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? : కెటిఆర్...** కాంగ్రెస్,బిజెపి కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు. దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని వెల్లడించారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామని హెచ్చరించారు.

# అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)



బలి అయ్యారు. తుపాను వల్ల బాగా దెబ్బ తిన్న వేయిన్ కౌంటీలో తన బంధువు ఇంటి వద్ద శిథిలాల్లో శుక్రవారం రాత్రి చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదు శవాలను తాను, ఇతర సహాయక సిబ్బంది కనుగొన్నామని మిస్సౌరి వాసి దకోటా హెండ్రిక్స్ తెలిపారు. రాష్ట్రంలో శిథిల భవనాల్లో కనీసం డజను మంది మరణించారని అధికారులు తెలిపారు. కాగా, మూడు కౌంటీల్లో ఆరుగురు వ్యక్తులు మృతి చెందినట్లు, తుపానులు తూర్పు దిశగా అలబామా వైపు కదలగా మరి ముగ్గురు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత గల్లంతయ్యారని మిస్సిసిపి గవర్నర్ టేట్ రీవ్స్ వెల్లడించారు. అలబామాలో ఇళ్లు, రోడ్లు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. ఆర్కన్సాస్‌లో ముగ్గురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.ఆర్కన్సాస్ గవర్నర్ సారాహ్ హకబీ సాండర్స్, జార్జియా గవర్నర్ బ్రియాన్ కెంప్ తమ తమ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. జార్జియాలో ఇసుక తుపాను ఉద్ధృతికి శుక్రవారం కనీసం 12 మంది మరణించారు. కాన్సాస్ హైవేపై కనీసం 50 వాహనాలు ఒకదానినొకటి ఢీకొని కుప్పలుగా పేరుకుపోగా ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు. టెక్సస్‌లోని అమరిల్లోలో ఇసుక తుపాను ధాటికి కార్లు ప్రమాదానికి గురి కాగా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా, ఓక్లహోమా రాష్ట్రంలో 130 పైచిలుకు కార్చిచ్చులు రేగగా కొన్ని కమ్యూనిటీల్లో జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అక్కడ సుమారు 300 ఇళ్లు దెబ్బ తినడమో, ధ్వంసం కావడమో జరిగింది. సుమారు 689 చదరపు కిలోమీటర్ల ప్రాంతం దగ్ధమైందని, ఓక్లహోమా నగరం ఈశాన్య ప్రాంతంలో తన సొంత ఇంటిని నష్టపోయానని గవర్నర్ కెవిన్ స్టిట్ మీడియా గోష్ఠిలో వెల్లడించారు.

# 88 కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 13న ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని, ఎన్సిబి బృందం లైలాంగ్ ప్రాంతంలో ఒక ట్రక్‌ను అడ్డుకుని, ట్రక్ వెనుక భాగంలో ఒక టూల్‌బాక్స్‌లో నుంచి 102.39 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారని ఒక అధికారప్రకటన వెల్లడించింది. ట్రక్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఆ ప్రకటన తెలియజేసింది. ఆ బృందం ఏమాత్రం ఆలస్యంచేయకుండా తదుపరి ఆపరేషన్ నిర్వహించి, లైలాంగ్ ప్రాంతంలో ఆ నిషిద్ధ డ్రగ్స్ అందుకున్నట్లుగా అనుమానిస్తున్న వ్యక్తిని పట్టుకున్నదని ఆ ప్రకటన తెలిపింది. డ్రగ్స్ అక్రమరవాణాకు ఉపయోగించిన ఒక నాలుగు చక్రాల వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు, ఆ తరువాత సదరు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలియజేసింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు అనుమానిత మూలస్థానం మణిపూర్‌లోని మోరేహ్ పట్టణం అని, ఈ కేసులో పాత్ర ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలియజేసింది.అదే రోజు మరొక ఆపరేషన్‌లో ఎన్సిబి గౌహతి జోన్ అధికారులు సిల్చార్ సమీపాన అస్సాం మిజోరమ్ సరిహద్దులో ఒక ఎస్‌యువిని అటకాయించి, వాహనం స్టెప్నీ లోపల దాచిన 7.48 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు, వాహనంలో ఉన్నవారిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలిపింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు మూల స్థానం మిజోరమ్ అని, వాటి గమ్యస్థానం అస్సాంలోని కరీమ్‌గంజ్ అని ప్రకటన తెలియజేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలిపింది.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం,
17 మార్చి 2025



# నిరసన కార్యక్రమం



**బొల్లారం:** శాసనసభలోని దళిత స్పీకర్ చులకనగా తీసుకొని అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ లో మాట్లాడడం జరిగినది దానికి నిరసనగా బొల్లారం మున్సిపాలిటీలోని ఈరోజు అనగారోజున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది దిష్టిబొమ్మ జగదీశ్వర్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలోని బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూరల జైపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ చంద్రయ్య మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ మరియు శంకర , మచ్చ శీను ,చంద్రారెడ్డి, రమేష్ రెడ్డి ,నర్సింహారాజు, శ్రీధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజు నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ శ్రేణుల నిరసన ర్యాలీ







**సదాశివపేట:** పట్టణ మరియు మండల కాంగ్రెస్ లి పార్టీ ఆధ్వర్యంలోలి నిరసన ర్యాలీ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సదాశివపేటలో అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ ఆదివారం రోజున మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లోని నాయకులు వీ.రాజశేఖర్ బిఆర్ఎస్ నాయకుడు పి రాజశేఖర్, కె విశ్వనాథ్ ,ఏ శ్రీకాంత్ ,జి శంకర్, జి నారాయణ, వి శ్రీకాంత్, వి నిషికాంత్, వి అరవింద్ ,బి నరేంద్ర శైలేంద్ర సింగ్ తదితరులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున స్వాగతం పలుకుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, డివిజన్‌నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి






**బొల్లారం:** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు అన్నారు. స్థానిక మల్లన బస్తీలోని శ్రీ వాగ్దేవి హైస్కూల్లో కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు మరియు మున్సిపల్ నాయకులు ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచి మంచి సుగుణాలను, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని పేర్కొన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఉత్తమ విద్యాభ్యాసాన్ని అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డిని మరియు మున్సిపల్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు మహేందర్ రెడ్డి గారు, కె.ఆనంధ్ రెడ్డి గారు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి గారు, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు హరికృష్ణ రెడ్డి గారు, సింహాచలం గారు, ప్రభు గారు, స్థానిక నాయకులు రవికుమార్ గారు, శేఖర్ గారు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌నీ వ్యతిరేకిస్తూ వివేకానంద నగర్ డివిజన్లో డిఆర్ఎస్ నేతల నిరసన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై అసెంబ్లీలో సస్పెన్షన్ నీ వ్యతిరేకిస్తూ శేరిలింగంపల్లి నియోజక వర్గంలో నీ వివేకానంద నగర్ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమ%శీ% నిర్వహించారు. శేరిలింగంపల్లి వివేకా నంద నగర్ డివిజన్ లో అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ నీ వ్యతిరేకిస్తూ వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద బిఆర్ఎస్ నాయకులు మాధవరం రంగారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ కి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు చేసే నిరసనలకు మాత్రం పోలిసులు అనుమతిస్తున్నారని వారి సమక్షంలో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించారని రంగారావు ఆరోపించారు. శాంతియుతంగా టిఆర్ఎస్ చేపట్టిన నిరసనని పోలీసులు అడ్డు కుంటున్నారని మాధవరం రంగారావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇదే ధోరణిలో ముందుకి వెళ్తే తగిన గుణపాఠం చెప్తామని రంగారావు హెచ్చరించారు. అనంతరం రవీంద్ర భారతిలో ఉపాధ్యాయుల నియామక పత్రంలో ఉపాధ్యాయుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు స్టేటస్ నుండి స్ట్రెచర్ నుండి మార్చురీ కి వెళ్తారని చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు కాను జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ ,మాచర్ల భద్రయ్య,ఆంజనేయులు,బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరమనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మోతి నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎన్ అంజిరెడ్డి, మోతి నగర్ సీనియర్స్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సంయుక్తంగా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సొసైటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం మొదలై ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజల యొక్క దహాదిని తీర్చడం కోసం మోతినగర్ చౌరస్తాలో చలివేంద్రన్ని అంజి రెడ్డి కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేయడం చాలా మంచి నిర్ణయం అని కొనియాడారు. చలివేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన రాజేశ్వరరావుని మోతి నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు..

- ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం జిల్లా పోలీసులకు అందించండి. : జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చున్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీనిపై ఆసక్తి చూపుతున్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై, కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని, గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఎవరిపైనా ప్రచారం చేస్తే ఉపేక్షించేది లేదని, జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997- 98 %బూాజ% బ్యాచ్ పూర్వ విద్యార్థులు 27 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సదాశివపేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ యొక్క ఉపాధ్యాయులను అందర్నీ పాఠశాలకు ఆహ్వానించి ప్రధానోపాధ్యాయులు మానయ్య , ఉపాధ్యాయులు మహి పూజిద్దిన్ మ్యాథ్ సోమలింగం %బూజు% ఉపాధ్యాయులకు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్టుగా నాటి విద్యార్థులు నేడు పెద్ద పెద్ద స్థానాలలో ఉన్నా కూడా మాకు మాత్రం విద్యార్థులేనన్నారు. పురవిద్యార్థులు తమ యొక్క ఉపాధ్యాయులకు పాదయాభివందనం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి, నందకుమార్, రఘు, బ్రహ్మం, ఉజ్వల, జ్యోతి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# అవని ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 5కే రన్ టు హానర్ విమెన్: ప్రారంభించిన మంత్రి జూపల్లి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవని ఆర్గనైజేషన్ చైర్మన్ శిరీష సత్తూరు ఆధ్వర్యంలో కూకట్పల్లి సర్కిల్ లోని తులసివనం వద్ద 5కే రన్ టూ హానర్ విమెన్ అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై 5కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీష్ గౌడ్ హఫీజ్ పేట్ కార్పొరేటర్ పూజిత జగదీష్ గౌడ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మహిళా నాయకురాలు మంజుల యాదవ్ లు పాల్గొని 5కే రన్ అనంతరం విజేతలకు జ్ఞాపికాలను అందచేశారు.

# శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రిక్షా పుల్లర్స్ కాలనీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం వివేకానంద నగర్ డివిషన్ రిక్షా పుల్లర్స్ కాలనీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు ఆధ్వర్యంలో డివిజన్ సభ్యులు మరియు డివిషన్ మహిళా సోదరిమనులతో కలిసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంతరావు మాట్లాడుతూ జగదీష్ రెడ్డి భేషరతుగా స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని కోరుకుంటూ లేదంటే ఆయన సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శాసన సభలో ఏ సభ్యుడు కూడా ఇతర సభ్యులను కించపరిచే విధంగా అవమానపరిచే విధంగా కానీ, చులకనగా చేసి మాట్లాడే పద్ధతి ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరిస్తున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవరెడ్డి , లింగయ్య , అల్వాల భాస్కర్ ,రమేష్,చిరుమర్తి రాజు , దుర్గారావు, సురేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**● తెలంగాణ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్...**

**● దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యల,మీకు రాజ్యాంగం అంటే విలువలేదు,గవర్నర్ అంటే గౌరవం లేదు**

**● రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు... ● చందనగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ దళం...**








**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరీలింగంపల్లి:** అసెంబ్లీలో స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్పిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఆదివారం రోజున టీపీసీసీ పిలుపు మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినంతరం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ .జెరిపేటి జైపాల్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని,బిఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్‌ను ఓర్వలేకపోతోందని,కేసీఆర్ నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని,తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన తగిన బుద్ధి రాలేదని,ఇలాంటివి మళ్లీ జరిగితే ఊరుకోమని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేసిన విషయాన్ని ఎవరు మర్చిపోలేదని,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ గారు తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని,నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు.బిఆర్ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు,ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి గారి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు.మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు,ఉద్యమకారులను,అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని,మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు.కెసిఆర్,కేటిఆర్ కి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.అనేక రకాలుగా దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఓడించిన తగిన బుద్ధి రాలేదని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,మిరియాల ప్రీతం,కటికె రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,డిసిసి నాయకులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,జహంగీర్,సుధాకర్,సంగారెడ్డి,కృష్ణ యాదవ్,ప్రేమ,ఓబీసీ నాయకులు కిషన్,జవీద్,భరత్, దుర్గేష్,సోషల్ మీడియా కన్వీనర్లు శ్రీహరి గౌడ్,కవిరాజ్, చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,నర్సింగ్ రావు,సాయి కిషోర్,మైనారిటీ నాయకులు ఆయాజ్ ఖాన్,జవీద్ ,దస్తగిరి,ఇంతియాజ్,వెంకట్ నారాయణ, హనీఫ్,మౌలానా, సదీక్,కృష్ణ,మహిళలు తన్వీర్,ప్రియదర్శిని, పర్వీన్,జయ, దుర్గ,శాంత,అజ్నిత తదితరులు పాల్గొన్నారు..

## టిడిపి నేత ఓగిరెడ్డి రాధకి ఎమ్మెల్యే పరామర్శ



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** టిడిపి నేత, మాజీ ఎంపీటీసీ ఓగిరెడ్డి రాధా కృష్ణారెడ్డి (ఓగిరెడ్డి రాధ)ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. ఆదివారం ప్రమాదవశాత్తు గాయపడ్డ ఓగిరెడ్డి రాధను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి రాధ నివాసంలో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సత్తి దేవదాన రెడ్డి తదితరులు ఉన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో సంజీవనగర్ గేట్ దగ్గర ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 మద్రాసులో జన్మించారని ఈయన విద్యాభ్యాసం అంతా మద్రాసులోనే జరిగిందని. పొట్టి శ్రీరాములు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడుని తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు ,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతు డైనవారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు. ఈయన 1952 డిసెంబర్ 15 న స్వర్గస్తులై నారన్నారు . ఈయన ఉద్యమ ఫలితంగా 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగిందని. ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు ఎల్లవేళల స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసు కెళ్లాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు , మున్సిపల్ సిబ్బంది , తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జిన్నారంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో...మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గౌరవనీయులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారినిఅవమానించిన జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది.బిఆర్ఎస్ నాయకులకి హెచ్చరిక చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు మా ముఖ్యమంత్రి పైన గానీ ,మంత్రులపై గానీ, ఎమ్మెల్యేలపై గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని తెలియజేయడం జరిగింది.బిఆర్ఎస్ మ్మెల్యేలే జగదీశ్వర్ రెడ్డి గారు దళిత స్పీకర్పై ఏకవచనంతో సంబోధిస్తూ మాట్లాడిన మాటలపై ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు దళిత జాతి బిడ్డలను నువ్వు చేసిన వాక్యలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది రారున్న రోజుల్లో మీరు గాని మీ బీఆర్ఎస్ నాయకులు గానీ దళితులపై ఇటువంటి వాక్యాలు మరొకసారి చేస్తే తెలంగాణలోని గల దళిత బిడ్డలు మిమ్మల్ని మీ బి ఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడ ఏ జిల్లాలో కానీ ఏ నియోజకవర్గంలో కాని మిమ్మల్ని తిరగనియ్యకుండా చేస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారుఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి గారు మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ అందూర్ సత్యనారాయణ యనగండ్ల నరేందర్ కోరబోయిన నరేష్ కొన్నిటి మహేష్ జానకంపేట సురేష్ ఎర్రవల్లి ప్రవీణ్ సామి జింకల రవి పుట్టి భాస్కర్ పూజారి కృష్ణ నాగరాజు నారాగౌడ్ రమేష్ మన్నె రఘు మహేష్ ముదిరాజ్ శంకరయ్య శీను రాములుగౌడ్ వీరేందర్ శ్రీకాంత్ మల్లేష్ అశోక్ బిక్షపతి శివ మహేష్ గంగు రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రఖ్యాత సేవా పురస్కారం అందుకున్న చిట్యాల భాస్కర్ రెడ్డి




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** దక్షిణ భారతదేశంలో ప్రతీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడే "సిఎస్ఆర్ సౌత్ ఇండియా సమ్మిట్ " ఈ సంవత్సరం హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో ఆదివారం నిర్వహించారు. ఈ సంస్థ ఇచ్చే ప్రఖ్యాత సేవా పురస్కారాలకు పలు సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి ఎంపిక అయ్యారు. ఈ అవార్డుల ప్రధాన ఉత్సవాలకి తెలంగాణా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రొఫెసర్ కోదండరాం, నటి పూనం కౌర్ , పలువురు ఐఏఎస్ అధికారులు, పలు ఎన్జీవో సంస్థలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా కిట్లు మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాలు ప్రతీ ఏటా నిర్వహిస్తున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. అంతే కాకుండా పలు వృద్ధాశ్రమాల్లో వృద్ధుల కోసం దుప్పట్లు పంపిణీ, ఆహార పంపిణీ చేశామని తెలిపారు. అలానే కరోన కష్టకాలంలో నలభై రోజులపాటు షుమారు 60 పైగా పేద కుటుంబాలకు ప్రతీ రోజూ మధ్యాహ్నం భోజన ప్యాకెట్ మరియు ఒక పాల ప్యాకెట్ అందచేశామని తెలిపారు. తన సేవను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు గాను సిఎస్ఆర్ సమ్మిట్ నిర్వాహకులకు భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## ఏటిలో గొర్రెల కాపరి మృతి

**- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



**రుద్రవరం, ప్రతినిధి:** ఏటిలో గొర్రెలను స్నానం చేయించేందుకు వెళ్లి వాటి కాళ్ళ కింద చిక్కుకొని నారా బోయిన కృష్ణుడు ( 52) మృతి చెందగా పాపారాయుడు, శివ మోహన్ అనే గొర్రెల కాపరులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే రుద్రవరం మండలంలోని నక్కలదిన్నె గ్రామానికి చెందిన పాపారాయుడు ,శివ మోహన్, నారబోయిన కృష్ణుడు తమకున్న దాదాపు 600 గొర్రెలను నల్లగట్ల చందలూరు గ్రామాల మధ్య ఉన్న ప్రాంతంలో గొర్రెలను మేపుకుంటూ వాటిని ఏటిలో దించి కడుగుతుండగా ఒకేసారి పైనుంచి గొర్రెల మంద దూకడంతో పాపారాయుడు, శివ మోహన్, గొర్రెల నుంచి తప్పించుకోగా నారబోయిన కృష్ణుడు గొర్రెల కాళ్ళ కింద పడి నీటిలోనే ఊపిరాడక మృతి చెందినట్లు గొర్రెల కాపర్లు తెలిపారు.



## మెరుగైన వైద్యానికి ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశం



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురై చికిత్స పొందు తున్న పదవ తరగతి విద్యార్థి పై నిస్సి ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. ఆదివారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి "నిస్సి" ని పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశించారు. విద్యార్థిని ఆసుపత్రికి తీసుకువచ్చి త్వరగా వైద్యం అందించేందుకు కృషి చేసిన ప్రిన్సిపల్, మెరుగైన వైద్యం అందించిన డాక్టర్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు. ఆయనతోపాటు ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, ఎన్ డి ఏ నేతలు,ఇతర అధికారులు ఉన్నారు.

## గాయపడ్డ వ్యక్తులకు రూ.75 వేలు ఆర్థిక సహాయం

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో ( అనపర్తి):** అనపర్తి జిబిఆర్ డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన బస్ ఢీకొని ఇటీవల గాయపడ్డ ముగ్గురు వ్యక్తులకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చొరవతో రూ.75 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆదివారం రామవరంలో వారం రోజుల క్రితం బిక్కవోలు మండలం బలబద్రపురం పరిధిలో జరిగిన ఈ సంఘటనలో గాయపడ్డ దోకు బుర్ర బన్నీ, దేనువకొండ దుర్గాప్రసాద్, మజ్జి సోమేశ్వరి కి ఒక్కొక్కరికి రూ.25 వేలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ పి అబ్బాయి రెడ్డి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నేతలు ఉన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 17 మార్చి 2025



## క్రికెట్ ఫైనల్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్





**కొందుర్గు, మార్చ్16:** వెంకిర్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు మానసిక, శారీరక వికాసానికి అవసరం. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ఎంతో ప్రోత్సాహకరం" అని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువ క్రీడాకారులు, బీసీ సేన సభ్యులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశాంత్ ముదిరాజ్ ట్రోఫీలు అందజేసి, భవిష్యత్తు లో మరింత గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్ల సాకారం అవుతుంది

**- ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్- కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**కేశంపేట, మార్చ్16:** సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని కేశంపెట్ మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్. పోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో పాటు, కేశంపేట మండల మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులతో ఆటో యూనియన్ సభ్యులు

**- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు**

**నర్సింహులపేట,మార్చి16:**ఆదివారం మండల కేంద్రంలోని మజీద్ లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఉపవాసమున్న ముస్లింలకు పండ్లు,స్వీట్ లు తినిపించి విరమింప చేశారు.మతగురువు మౌలం సాబ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,ఆటో యూనియన్ అధ్యక్షుడు బొమ్మగాని సురేష్,బత్తుల రమేష్ కొండబత్తిని రమేష్,మధు,కిషోర్,ముత్యాల సంతోష్,ఉపేందర్,సాయిలు, సుధాకర్,ఉమేష్,శ్రీపాల్,సమ్మెట. రమేష్,బాల్నె శ్రీనువాస్,సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుకు అడ్డంగా... ప్రహరీ నిర్మాణం

**● అధికారులకు ముచ్చమటలు పట్టిస్తున్న సదర్ వ్యాపారి!? ● స్థానికేతరులనుండి అద్దెలకిచ్చి వేళల్లో వసూలు... అయినా అడిగే దిక్కే లేదు!! ● ఈ రహదారి కానుకుని మంజీరా పైప్ లైన్ స్థలం సైతం కబ్జా**







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి/శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ లో రోజుకో కొత్తతరహా అక్రమం వెలుగు చూస్తూ ఓవైపు సభ్య సమాజాన్ని, మరోవైపు అధికార యంత్రాంగాన్ని తలలు పట్టుకునేలా చేస్తుండడం సర్వసాధారణంగా మారింది. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా సైతం ఎన్ని రకాలుగా గగ్గోలు పెట్టినా జరగాల్సిన దారుణం జరిగిపోతూనే ఉండడం గమనార్హం... కొన్నాళ్లు తమ ఆవేదనను వెలిబుచ్చే ఆయా వ్యవస్థలు తదనంతరం దానిని మర్చిపోవడం రివాజుగా మారింది! ఇందులో విచిత్రం ఏమిటంటే కత్తికి రెండు వైపులా పదును అన్నట్టుగా సమస్య ఎటువైపు నుంచి మొదలై ఎటువైపు వచ్చి ఆగినా... అందులో ఆ వ్యక్తి ప్రమేయం సీన్ లోకి వస్తుండడం కొసమెరుపు!! **మియపూర్ మదినగూడా వద్ద రహదరికి ప్యార్లల్ రోడ్ కు అడ్డంగా అక్రమ ప్రహరీ గోడ నిర్మాణం...** మియాపూర్ మదినగూడ జాతీయ రహదారికి ఆనుకొని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వేలే దారిలో నడిరోడ్డుపైనే అడ్డంగా వెలిసినది ఈఅక్రమ ప్రహరీ గోడ నిర్మాణం...శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి విశ్వేశ్వరాయ్య కాలనీ ప్రాంతం మంచి ఆవాసయోగ్యంగా వెలుగొందుతుండడం, ఇక్కడ భూములకు విపరీతమైన ధరలు ఉంటుండడంతో చాలామంది ఈ ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ముందుకొస్తుండడంతో ఇక్కడ విపరీతమైన అపార్ట్మెంట్లు, హైరైజ్ భవన సముదాయాలు కుప్పలు తిప్పలుగా వెలుస్తునాయి. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా జాతీయ రహదారుల విస్తరణ మెట్రో రైల్వే స్టేషన్ల ఏర్పాటు చేసుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణలో ఉంది. దీంతో అక్కడ ఎలాంటి అక్రమంగా నిర్మించ రాదు. ప్రస్తుతం రోడ్డు వైండింగ్లో ఉన్న బిల్డింగ్లను సైతం తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ఆ స్థలాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని అనుకుంటున్నాడు దీనిని సాకుగా చేసుకొని ఓ స్థానిక వ్యాపారి ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ ఈ స్థలము తమది అని చెప్పుకొని స్థానికంగా ఆల్ చల్ చేయడమే కాకుండా రోజులు కబ్జా చేసి ప్రహరీని రాత్రికి రాత్రి నిర్మించారు. విశ్వేశ్వరాయ్య కాలనీ పరిధిలో నిదని ఈ ప్లాటు 24 నంబర్ చెప్పుతూ పుత్రాలను చూపిస్తున్నారు. వాస్తవానికి ఆ ప్లాటు నిర్మాణం అపార్ట్మెంట్ స్థలమని కాలనీవాసులు చెప్పుతున్నారు ఈ స్థలం రోడ్డుకు చెందిందని విశ్వేశ్వరయ్య కాలనీవాసులు వాపోతున్నారు. ఇతనికి ఉంటే పక్కవారికి కూడా జాగా ఉంటుంది కదా అని కాళివాసులు ఆరోపిస్తున్నారు. స్థానికేతరులను మచ్చిక చేసుకుని నయాన్నో భయాన్నో వారికి కలిగే ఇబ్బందులను తొలగింప చేస్తానని నమ్మబలుకుతూ అందినకాడికి దండుకోవడం పరిపాటిగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన రోడ్డుకు తాను అండగా నిలబడతానని, తానుంటే మరెవరు ఆ ఛాయాలకు కూడా రారని సదరు భవన యజమానిని ఒప్పించుకొని అతని వద్ద నుండి భారీ మొత్తం వసూలు చేయడం జరిగిందని పరిసర ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు.**"గతంలోనూ ఇదే తంతు... బెదిరిపోతున్న అధికారులు!?..** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సైతం శేరిలింగంపల్లి నియోజకవర్గ కొంత మంది పేర్లు చెప్పుకొని సదరు వ్యాపారి అక్రమాలకు పాల్పడినట్లు బలమైన వాదనలు ఉన్నాయి. కొన్ని తలకాయల పేర్లను వాడుకొని శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి. జలమండలి. అధికారుల తో వాగ్వాదాలకు, బెదిరింపులకు దిగి ఆయన పట్టుకున్న స్థలం వైపు అధికారులను కనీసం కన్నెత్తి కూడా చూడ నంత భయం లోకి నెట్టేయడం జరిగినట్లు స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఆ వ్యాపారి సీన్లోకి దిగిండంటే దబిడి దిబిడే అంటున్నారు. ఇందులో విచిత్రం ఏమిటంటే సంబంధిత అధికారులు సైతం అతని పేరును బాహాటంగా వాడుకొని అక్రమాలు, ఆక్రమణల విషయంలో చేతులెత్తేస్తుండడం పెద్ద గూడుపుఠాణిని తలపిస్తుందని వివిధ అసోసియేషన్లు, రాజకీయ విపక్షాలు దుయ్యబడుతున్నాయి. కాగా ప్రస్తుతం రోడ్డు వైండింగ్ లో ఉన్న పాటికి పలుకుబడికి దాసోహం అంటూ నిలబడి పోతుందా... అధికారుల విద్యుత్ ధర్మానికి కుప్పకూలుతుందా అనేది లక్ష డాలర్ల ప్రశ్నగా అధికారులను వెంటాడుతోంది. ఏది ఏమైనా అధికారులు సైతం చోద్యం చూస్తూ చేతులెత్తేయడం భవిష్యత్తు సమాజానికి మంచి సందేశం కాదని, కాలయాపన లేకుండా శేరిలింగంపల్లిలో కొనసాగుతున్న అక్రమాలపై ఉక్కు పాదం మోపి అవినీతిని అంతం చేయాల్సిన తన బాధ్యతను గుర్తు చేస్తున్నారు.**జాతీయ రహదారికి ఆనుకొని మంజీర పైపులైన్ రోడ్డు స్థలం కబ్జా,..** జాతీయ రహదారి కానుకొని అనుసంధానంగా ప్యార్ లాల్ రోడ్డు లో అతి పెద్ద మంజీరా పైప్ లైన్ ఉంది ఇక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టకూడదు అయినప్పటికీ ఓ వ్యక్తి ఆ స్థలాన్ని సైతం దర్జాగా కబ్జా చేశారు. తమకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లు జలమండలి అధికారులు వ్యవహరిస్తున్నారు. మంజీరా పైప్ లైన్ పగిలిన లేక వాటిని మార్చే సమయంలో ఎలా నిర్మాణ పనులు చేపడతారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు**నోటీసులు ఇచ్చాం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు..** సదరు వ్యక్తికి నోటీసులు ఇచ్చాం అంటూ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ చెప్తున్నారు అది ప్రైవేటు స్థలమైన ప్రభుత్వ స్థలము అయినా జాతీయ రహదారికి ప్యార్ లాల్ రోడ్డు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు కూల్చి వేస్తాం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి తెలిపారు.

# ప్యారానగర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**● సిపిఎం ఆధ్వర్యంలో కార్యక్రమం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16:** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దంటూ రాష్ట్ర యువజన సంఘాల సమితి, సిపిఎం,సిపిఐ ఎర్రజెండా విప్లవ వీరులు ధర్నా రాస్తారోకో నిర్వహించిన,డంపు యార్డ్ పనులు నిలిపివేసి అనుమతులు రద్దుచేసి మా గ్రామాలను కాపాడాలని రోజు వారి ధర్నాలు రాస్తారోకోలతో పెద్ద ఎత్తున ఉద్యమంచేసినా,వివిధ గ్రామాల పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం పలు గ్రామాల మహిళా లోకం కన్నీరుతో గ్రామ వీధుల్లో ర్యాలీలు నిరసనలు చేపట్టారు.మా గ్రామాలకు పొంచి ఉన్న ప్రమాదాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు స్పందించరా?పచ్చని పల్లె వాతావరణాన్ని కలుషితం చేసే పాలకులకు హక్కు ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు రైతులుఅన్నం పెట్టే రైతుకు సున్నం పెట్టే పాలకులారా వెంటనే డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని నిలిపివేయాలిడంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ గ్రామాలలో జేఏసీ కమిటీల ద్వారా సామాజిక పోరాటంతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిలిపివేసే అంతవరకు పోరాటం గుమ్మడిదల మండల జేఏసీ.రైతులను కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలు గద్దె దిగడం కాయంసంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గుమ్మడిదల మండలం ప్రజలు, రాష్ట్ర యువజన సంఘాల సమితి, సిపిఎం సిపిఐ ఎర్రజెం ఉద్యమ సూర్యుడు పెద్ద ఎత్తున ధర్నారాస్తారోకోవెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణం ఉత్తర్వులను రద్దు చేసి పనులు నిలిపివేయాలిగుమ్మడిదల మండల జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా, మెదక్ జిల్లా వ్యాప్తంగా మండలంలో అన్ని గ్రామాల్లో నిరసనలు ఆందోళనలుభారీగా పోలీసు బలగాల మోహరింపు పోలీసులు మింత్రీ బలగాలతో మా గ్రామాల పరిరక్షణ ఉద్యమాలను ఆపలేదుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును కోరుకుంటుందా?ఉత్తర్వులతో అధికారంతో ప్రభుత్వం బలం చూపించు ఉంటుందా?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరుకుంటాదా లేదా గ్రామాల నాశనం కోరుకుంటాదాప్రశ్నిస్తున్న సంగారెడ్డి మెదక్ జిల్లాల ప్రజా ప్రతినిధులురైతు సంఘాలు మహిళా సంఘాలు దళిత బహుజన సంఘాలు యువజన సంఘాలు విద్యార్థి సంఘాలుప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్న నేతలు డంపు యార్డ్ నిర్మాణ వ్యతిరేక గుమ్మడిదల మండలం జేఏసి ఉద్యమం చేపట్టినా ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టు కూడా లేదని వాపోయారు. అందుకే అనంతారం గ్రామంలోని ఇంటింటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతీ గ్రామంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ ప్రభుత్వాలకు పట్టదా ??

**● మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం ● NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 16:** మహిళలకు రక్షణ కల్పించే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా అని, మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, NPRD మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సాయమ్మ అన్నారు. ఈ రోజు పరిగి పట్టణంలోని TTD కల్యాణ మండపం ఆవరణలో మహిళా వికలాంగుల జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమాన భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యంతో మార్చి 8ని ఐక్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని అధికారికంగా జరుపుతున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారలు పెరిగిపోతున్నాయని అన్నారు.పది ఏండ్ల బీజేపీ పాలనలో మహిళలపై 28 శాతం నేరాలు పెరిగాయాని అన్నారు. NCRB రిపోర్ట్ ప్రకారంమహిళలపై ప్రతి గంటకు యాభై నేరాలు జరుగుతున్నాయని, 88 మంది మహిళలు మానభంగానికి గురవుతున్నారని అన్నారు.బీజేపీ పాలనలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైన దేశాల్లో భారత దేశం ఒక్కటిగా తయారు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన 75మంది శిక్షల నుండి తప్పించుకుంటున్నారని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేదని అన్నారు.మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో ఉన్నా అంశాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తమని చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి మీనవేశాలు లెక్కిస్తుందని అన్నారు. మహిళాల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.NPRD జిల్లా అధ్యక్షులు జె దశరథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 4లక్షల మంది మహిళా వికలాంగులున్నారని అన్నారు.ఐక్యరాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రంలో ఆర్టికల్ 3,6లలో మహిళా వికలాంగుల హక్కులు పొందుపార్చిన అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళా వికలాంగుల్లో వివాహం కానీ వారి సంఖ్య సాధారణ మహిళలతో పోల్చితే 4రేట్లు అధికంగా ఉందని అన్నారు.70శాతం మంది మానసిక వికలాంగులు లైంగిక దూరక్రమణకు గురవుతున్నారని అన్నారు.గృహ హింస చట్టంలోని సెక్షన్ 3(బి )(డి )మహిళా వికలాంగులు వినియోగించుకోవడం లేదన్నరు. మహిళా వికలాంగుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కె. సావిత్రమ్మ, కో కన్వీనర్ సత్యమ్మ , మీడియా కన్వినర్ జి. రాజు , పరిగి మండల అధ్యక్షులు నర్సింలు, కుల్కచర్ల మండల్ అధ్యక్షులు నందు, NPRD సభ్యులు అనంత లక్ష్మి, పాకిరమ్మ, యశోద, నందిని, మరియు ఇతర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌తో ఉత్తమ సమాజ నిర్మాణం



**నంద్యాల ప్రతినిధి:** బాలబాలికల్లో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందిచడం, వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని నంద్యాల జిల్లా విద్యాధికారి పి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నుంచి ఆదివారం వరకు ఐదు రోజుల పాటు పీయమ్ శ్రీ ఫేజ్ – 1 పాఠశాలలకు సంబంధించి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు చెందిన ప్యాట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని పాణ్యంలోని విజయానికేతన్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ముగింపు సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి జనార్ధన్ రెడ్డి, ఎమ్ ఐ ఎస్ ప్లానింగ్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, ఏఎస్ ఓసి లియో ఆంటోని పాల్గొన్నారు. పి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి శిక్షణ పొంది ఉత్తమ సమాజనిర్మాణానికి కృషిచేయాలన్నారు. లియో ఆంటోని మాట్లాడుతు ఈ శిక్షణా కార్యక్రమంలో నంద్యాల జిల్లాకు చెందిన 28 పీయమ్ శ్రీ ఫేజ్ – 1 పాఠశాలలకు చెందిన 224 మంది స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. బిపి సిక్స్ ఎక్సర్సైజులు, వివిధ రకాల నాట్స్ , ప్రథమ చికిత్స చేయటం గురించి, హంట్ తయారి, కంపాస్ వంటి పలు అంశాలపై ఈ క్యాంపులో శిక్షన ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ ఓ లలిత, స్కౌట్ మాష్టర్స్ రమేష్ నాయక్ , డా.నీలం వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు,బాలాజీ , గైడ్ కెప్టెన్స్ వత్సల, షెహనాజ్ , ఊర్మిల, ఫర్జాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కీర్తన అనాధ ఆశ్రమంలోని చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణి





**కర్నూలు ప్రతినిధి :** కర్నూలు నగరం లోని కీర్తన అనాధ ఆశ్రమం లోని ఆదివారం చిన్నారులకు నూతన వస్త్రాలు, అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు సబ్ రిజిస్టర్ అబ్దుల్ కరీం, వీరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్బంగా సబ్ రిజిస్టర్ అబ్దుల్ కరీంమాట్లాడుతూ అమెరికా లోని తన మిత్రుడు హరి పిల్లలు హర్షిత్ మరియు శౌర్యా జన్మదినం సందర్బంగా ఆదివారం కర్నూలు లోని "కీర్తన అనాధ ఆశ్రమం " చిన్నారులకు నూతన వస్త్రాలు, అల్పాహారం చిరు తిండ్లు పంపిణి చేసామన్నారు.తమ మిత్రుడు హరి గత 3 సంవత్సరాలు గా కీర్తన అనాధ ఆశ్రమం కు సహాయం చేస్తున్నారన్నారు.ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని, ఆపద లో ఉన్నవారికి సహాయం చేయాలన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**● పరీక్షలకు హాజరుకానున్న 1380 మంది విద్యార్థులు**



**ఆళ్లగడ్డ ప్రతినిధి :** ఈనెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ శోభా వివేకావతి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను ఇప్పటికే తాము పరిశీలించామన్నారు. పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 280 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు, సెయింట్ ఆన్స్ పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రజ్ఞ హైస్కూల్లో 240, పడకండ్ల కేపీజీ హై స్కూల్లో 200, ఏవిఆర్ హైస్కూల్లో 180 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు. మొత్తం 1380 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. విద్యార్థులకు లైట్లు, ఫ్యాను, టేబుల్ ,త్రాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కావున పరీక్ష కేంద్రం దగ్గరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు రాకూడదన్నారు.

# అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం : నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి:** తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. నంద్యాల స్థానిక సంజీవనగర్ గేట్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణదీక్ష చేస్తూ ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణకు కూడా ఎంతో కృషిచేశారన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశకల్పించాలని పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



**● నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగ మహేష్**

**నంద్యాల ప్రతినిధి :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణం లోని సంజీవనగర్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవనాసి నాగ మహేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన కృషితోనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామన్నారు .

# స్మశాన స్థలం కేటాయించాలి

**● చనిపోతే పూడ్చి పెట్టేందుకు ఆరు అడుగులు**

**స్థలానికి నోచుకోని నెహ్రూ నగర్ సిపిఎం**





**పగిడాల:** 1981లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం కోల్పోయిన ముప్పు గ్రామాలకు స్మశాన స్థలాలు లేక త్రివర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్ అన్నారు, ఆదివారం మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో సిపిఎం నాయకులు ఈశ్వరమ్మ, లక్ష్మన్న ,కుమ్మరి ఎర్రన్న, కలిసి ప్రజా చైతన్య యాత్ర పేరుతో సమస్యలను తెలుసుకోవడం జరిగింది,, ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పీ,పక్కిరి సాహెబ్ మాట్లాడుతూ, శ్రీశైలం ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయి 44 సంవత్సరాలు కావస్తున్న గ్రామ ప్రజలు పొలాలు గాని, ఆస్తులు గాని అడగడం లేదు చనిపోతే పూడ్చ పెట్టేందుకు ఆరు అడుగుల స్థలం కు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు,మండలంలోని ముప్పు ప్రాంత గ్రామాలలో స్మశాన స్థలాలు లేక కేసీ కెనాల్ గట్లు, ముప్పు ప్రాంతాలలో చనిపోయిన వారిని పూడ్చి పెడుతున్నామని పూడ్చిన చోటే పూడ్చడం వల్ల ఎముకలు బయట పడుతున్నాయని వారు తెలిపారు, అలాగే ఎస్సీ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, అలాగే బస్టాండ్ ఆవరణంలో బాత్రూంలో లేక కొత్తగా వచ్చిన మహిళలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులు గురవుతున్నారు, అలాగే రేషన్ డీలర్లు రెండు నెలల నుండి రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు, చాలా చోట్ల పైప్ లైన్ మార్చాలన్నారు, రైతులకు పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం 20,000 రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం పేరుతో ఇవ్వలేదన్నారు, గ్రామంలో జరిగే సంత మార్కెట్ మెయిన్ రోడ్డు కావడంతో ఎద్దుల బండ్లు, ఆటోలు, టూ వీలర్ వెళ్లడానికి త్రివర ఇబ్బందులకు గురవుతున్న అన్నారు, ఎల్లమ్మ బావి దగ్గర అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు, ఏప్రిల్ చివరి వరకు నీరు విడుదల చేయాలన్నారు, ఈ సమస్యలు వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమీకరించి సచివాలయాల ముందు, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వెంకట్రాముడు, నాగేష్ ,మధు ,మదిలేటి, శాంతన్న ,టి బాబు, వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం



**నంద్యాల ప్రతినిధి :** జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ఆహ్వానించారు. బనగానపల్లె మండలం నందవరం లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు ఉగాది పండుగ పురస్కరించుకొని ఈనెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ వరకు అమ్మవారి రాయబారది, జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ ఆదివారం బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఉగాది ఉత్సవాలకు హాజరుకావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... అమ్మవారి జ్యోతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆలయంలో చలువ పందిళ్ళు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి అమ్మవారి దర్శనం త్వరగా అయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి పాల్గొన్నారు.



# అంధుల పాఠశాలకు బియ్యం వితరణ

**నంద్యాల ప్రతినిధి :** నంద్యాల మండలం పోలూరు గ్రామ రైతుల సహకారంతో జీవనజ్యోతి అంధుల పాఠశాలకు ఆదివారం రోటరీ మిడ్ టౌన్ సంస్థ 10 బస్తాల బియ్యం, రెండు బస్తాల కందిబేడలు, ఆయిల్ క్యాన్స్ అందించారు. రోటరీ మిడ్ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యుల సహాయ, సహకారాలతో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అంధుల పాఠశాల నిర్వాహకులు వలి రోటరీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రోటరీ మిడ్ టౌన్ సభ్యులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఆళ్లగడ్డ బిజ్జల నగేష్



**ఆళ్లగడ్డ ప్రతినిధి :** ఆళ్లగడ్డకు చెందిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సమాజ సేవకుడు గౌ.డా. బిజ్జల నగేష్ ను ఆదివారం గుంటూరు జిల్లా పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ వారు డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారం, సర్టిఫికెట్ , మెడల్ , శాలువాతో ఘనంగా సత్కరించారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా బిజ్జల నగేష్ చేస్తున్న సామాజిక సేవలు గుర్తించిన "మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తిరుమల శెట్టి ఉమాశంకర్ సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. అతి పిన్న వయసులో బిజ్జల నగేష్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు.

# 10వ తరగతిపరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ వీరరాఘవయ్య

**రుద్రవరం, ప్రతినిధి:** నేటి నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ వీర రాఘవయ్య తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండలం కు సంబంధించి రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల, నరసాపురంలోని తోమస్ మార్తోమో పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 429 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు.రెండు కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు 28 మంది సిబ్బందిని 22 గదులను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో విద్యార్థులకు లైట్లు, ఫ్యాను, టేబుల్ ,త్రాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కావున పరీక్ష కేంద్రం దగ్గరకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు రాకూడదన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 17 మార్చి 2025



# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో గుమ్మడికాయ నైవేద్యం వెనుక రహస్యమిదే!

**కొత్తకొండ :**కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం తెలంగాణ రాష్ట్రం లోని, హన్మకొండ జిల్లా, హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం, భీమదేవరపల్లి మం డలంలోని కొత్తకొండ గ్రామంలో ఉంది. ఈ ఆలయానికి చాలా విశేషమైన చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడైనా ఆలయాలలో కొబ్బరికా య లను నైవేద్యంగా సమర్పిస్తే, కొత్తకొండ వీర భద్ర స్వామి ఆలయంలో రాచ గుమ్మడి కాయలను నైవేద్యంగా నివేదిస్తారు. ఎన్నో ప్రత్యే కతలతో, గొప్ప స్థల పురాణంతో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతుంది.



మిగతావారు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమినాడు 10 రోజులపాటు స్వామివారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ప్రతి సంవత్సరం జనవరి 10న వీరభద్రస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. కొత్తకొండ జాతరలో నిత్యం జరిగే కార్యక్రమాలు ఇవే11న గవ్యాతం, నిత్యోపాసన, నిత్యహోమం, నవగ్రహ హోమాలు, 12న బలిహరణ, సూర్యయంత్ర పతిష్టాపన, అరుణ పారాయణం నిర్వహిస్తారు. 13న ఏకాదశి రుద్రహోమం , 14న భోగిపండుగ రోజున చండీహోమం, వేదపారాయణం, 15న బండ్లు

ఆలయ చరిత్ర ఇదేదక్షయజ్ఞంలో వీరభద్రుడు దక్షుని సంహరించి, ఆపై తపోవనార్దిగా మారి కొత్తకొండ గుట్టపై తపస్సు చేసి స్వయంభువుగా వెలిశారని చరిత్ర చెప్తుంది. క్రీ.శ 1600వ సంవత్సరం కాలంలో, అంటే కాకతీయుల కాలంలో వంటచెరుకు కోసం ఉల్లిగడ్డ దామెర, కడిపికొండకు చెందిన కొందమంది కుమ్మరులు ఎడ్లబండ్లతో కొత్తకొండ వద్ద ఉన్న కొండపైకి వెళ్లారు. వంటచెరుకు దొరికిన తరువాత అలసి పోయిన కుమ్మరులు నిద్రపోయారు. కాసేపటి తరువాత లేచి చూడగా, ఎడ్లు కనబడ కపోవడంతో రాత్రి అక్కడే పడుకున్నారు.గుట్టపై నుండి క్రిందికి తెచ్చిన ప్రతిష్టించిన కుమ్మ రులుఆ రాత్రి వారికి వీరభద్రుడు కలలో కనిపించి గుట్టపై నుంచి కిందికి దించి అక్కడ ఆలయంలో ప్రతిష్ఠిస్తే వారి ఎడ్లు దొరు కుతాయిని చెప్పారట..గుట్టకింద దూదిఎ ెత్తలలో విగ్రహాన్ని ఉంచి, ఆయనను క్రిందికి తెచ్చి వీరభద్రస్వామిని ప్రతిష్ఠించినట్లు, ఈ క్రమంలో స్వామివారి కాలు విరిగినట్లు స్థాని కులు తెలుపుతుంటారు. అప్పట్లో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మహామ్మాయి దేవత ఉండేది. ఆమెను బయట ప్రతిష్టించి వీరభద్ర స్వామిని లోపల ప్రతిష్టించి అప్పటి నుండి పూజలు చేస్తున్నారు.కొత్తకొండ జాతర విశేషాలుకాకతీయుల కాలం నాటి ఈ దేవాలయం రాళ్ళ మధ్య సుందరంగా బంధురంగా నిర్మించబడింది. ఇలాంటి శిలామ యమైన ప్రదేశంలో కూడా కొండపై ఐదు కొలనులు నిత్యం నీటితో నిండి ఉండటం వీరభ్ర దస్వామి మహత్యమే అని గ్రామ ప్రజలు చెప్పుకుంటారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం ప్రతి సంవత్సరం జనవరి నెలలో సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి మారిన సంక్రాంతి రోజు ఇక్కడ జాతర జరుగుతుంది.సంక్రాంతి నాడు ఎడ్ల బండ్లతో కుమ్మరుల మొక్కులుకొత్తకొండ జాతర ప్రాధాన ఆకర్షణ సంక్రాంతి రోజున నేటికీ కుమ్మరులు ఎడ్ల బండ్లలో వచ్చి మొదట మొక్కులు సమర్పిస్తారు. ఆ తర్వాతనే

తిరుగుట, శత రుద్రాభిషేకం, ఉత్తరాయణ పుణ్యకాల పూజ, 16న నాగవెల్లి, వసం తోత్సవం, 17న గణపతి పూజ, స్వామివారి త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలు అనంతరం స్వామివారి గ్రామ పర్యటన జాతరలో ముఖ్య ఘట్టాలుగా ఉం టాయి.వీరశైవులు ఖడ్గాలు ధరించి జాతర సమయంలో విన్యాసాలుఏటా సంక్రాంతి జాతర సందర్భంగా భక్తులు గండాలు తీరాలని గండదీపం పెడతారు. వీరభద్రునికి వెండి, బంగారంతో చేసిన కోరమీసాలు సమర్పిస్తారు. వీరశై వులు ఖడ్గాలు ధరించి ప్రభలు, బీరభ్ర దపల్లెరం చేస్తారు. స్వామి వారిని వైశ్యులు వారి ఇలవేల్పుగా పూజిస్తారు. ప్రతి శ్రావణ మాసంలో వందలాది మంది భక్తులు స్వామి వారి మాలను ధరించి 27 రోజులు దీక్షలు చేపడతారు.కోరి కొలిచే వారి కొంగు బంగా రంగా వీరభద్రస్వామిఇక్కడి వీరభద్రస్వామికి ప్రత్యేక మహిమలు ఉన్నట్లు భక్తుల చాలా బలంగా నమ్ముతారు. కోరి కొలిచే వారి కొంగు బంగారంగా వీరభద్రస్వామి భక్తులను కరుణిస్తారని చెప్తారు. సంతానం లేనివారు స్వామి వారికి కోరమీసాలు సమర్పించుకుంటే పుత్రసంతానం కలుగుతుందని, కోడెను కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు స్వామిని దర్శిస్తే చాలుఈ ఆలయానికి ఒక్క తెలంగాణా రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, విదేశాల నుండి కూడా భక్తులు వస్తారు. స్వామి వారి మహత్యం తెలిసిన వారు కుజ దోషంతో పెళ్ళిళ్ళు కానివారు, సంతానం లేనివారు ఎక్కువగా ఈ ఆలయానికి వచ్చి వీరభద్రుడికి మొక్కితే వారికి కోరిన కోర్కెలు తప్పక తీరుతాయని చెప్తారు. కోర్కెలు తీరిన వారు స్వామి వారికి మొక్కులు చెల్లిం చుకు ంటారు.గుమ్మడికాయల నైవేద్యం వెనుక రహ స్యం ఇదేఇక్కడ రాచ గుమ్మడికాయ మొక్కులకు చాలాపెద్ద చరిత్రే ఉంది.

# హోలీ వేళ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఆ రంగుల్లో రేషన్ కార్డులు

**హైదరాబాద్:**కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కారు కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉండొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారితో పాటు ఎగువన ఉన్నవారికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లుగా మంత్రి తెలిపారు. అయితే ఏపీఎల్ వారికి ఇచ్చే రేషన్ కార్డులపై సబ్సిడీతో కూడిన ఎలాంటి రేషన్ సరుకుల సరఫరా ఉండదు. ఏపీఎల్ వారికి సన్నబియ్యాన్ని ఇవ్వాలని భావిస్తున్నా.. బియ్యం సేకరణ ధర, నిర్వహణ ఛార్జీలను కలిపి రేషన్ షాపుల్లో విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో ఎవరికీ ఎలాంటి అపోహలు అవసరం లేదని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఇప్పటికే పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కలర్ కార్డులు, తెల్ల కార్డులు ఉన్న వారికి ట్రై కలర్ కార్డులు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ప్రస్తుతం ఉన్న తెల్లరేషన్ కార్డులను మూడు రంగుల్లో జారీ చేయాలని, గులాబీ కార్డులను గ్రీన్ కార్డులుగా మార్చాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి ఇచ్చే కార్డులు ప్రస్తుతానికి గుర్తింపు కార్డులుగా మాత్రమే ఉపయోగపడతాయన్నారు. ఉచితంగా సన్నబియ్యం ఇచ్చే కార్డులపై ఎవరెవరి ఫోటోలు ఉండాలన్నది ప్రస్తుతానికి బయటపెట్టలేమన్నారు.మరో వైపు చిప్ తో కూడి స్మార్ట్ రేషన్ కార్డుల కోసం టెండర్లు ఆహ్వానించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్డుల డిజైన్ పూర్తయిందని.. వచ్చే నెలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. సన్న బియ్యం పంపిణీకి ఇంకా పూర్తి స్థాయిలో సమాయత్తం కాలేదని చెప్పిన మంత్రి ఉత్తమ్.. మే నుంచి బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



# ఢిల్లీ కి ఏమాత్రం తగ్గకుండా... ఏపీ లిక్కర్ స్కామ్ లో షాకింగ్ విషయాలు!



**ఢిల్లీ :**దేశ రాజకీయాల్లో ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఏ స్థాయిలో సంచలనంగా మారిందనే సంగతి తెలిసిందే. కేసు హస్తినలో అ యినా.. దక్షిణాది రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర షాకింగ్ పరిణా మాలను తెరపైకి తెచ్చింది. ఈ సమయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు చెబుతోన్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారం కూడా హస్తిన స్కామ్ కు ఏమాత్రం తగ్గేలా లేదనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది.అవును... గత ప్రభుత్వ హయాంలో ఏపీలోని లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపణలు వినిపించిన వేళ.. కూటమి ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. వైసీపీ మద్యం విధానం వల్ల రాష్ట్రానికి సుమారు రూ.18,860 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. ఇదే సమయంలో సిట్ ని ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా... లిక్కర్ పాలసీ వ్యవహారంపై సమగ్ర విచారణ కోసం విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నేతృత్వంలో మరో ఆరుగురు సభ్యులతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందన్ని (సిట్) ఏరా ్పటు చేసింది. ఈ సమయంలో పలు కీలక విషయాలు తెరపైకి వస్తున్నాయని తెలుస్తోంది. ఈ సమయంలో విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపాయి.వాస్తవానికి జగన్ హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించేందుకు అంగీకరించినవారికే మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టడం, వారి నుంచి ముడుపులు వసూలు చేయడం వంటి బాధ్యతలు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నిర్వహించేవారనే ఆరోపణలు బలంగా వినిపించేవని అంటారు. ఈ మేరకు సీఐడీ, సిట్ దర్యాప్తుల్లోనూ దీనికి సంబంధించి కీలక ఆధారాలు లభ్యమయ్యాయని అంటున్నారు.ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి స్పందిస్తూ... లిక్కర్ స్కామ్ లో కర్త, కర్మ, క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డేనని తేల్చి చెప్పేసిన పరిస్థితి అనే చర్చ ఇప్పుడు వైరల్ గా మారింది. దీంతో... లిక్కర్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో స్కామ్ జరిగిందనే విషయాన్ని సాయిరెడ్డి చెప్పకనే చెప్పారనే చర్చ బలంగా మొదలైందని చెబుతున్నారు. ఇదే విషయాన్ని మంత్రి అసెంబ్లీలో వివరించారు!బడ్జెట్ పద్దులపై చర్చకు సమాధానం ఇచ్చిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర... దశలవారీగా మద్యపాన నిషేదం చేస్తామని చెప్పిన జగన్ మాట తప్పారని.. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నరని.. దీనిపై విచారణ జరుగుతోందని అన్నారు. మద్యంపై వచ్చే భవిష్యత్ ఆదాయాన్ని 2033 వారకూ తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. మద్యం ధరల్ని 150 శాతం పెంచారని తెలిపారు.ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి విషయాన్ని ప్రస్తావించారు మంత్రి కొల్లు రవీంద్ర. ఇందులో భాగంగా.. గత ప్రభుత్వంలో ఎలా వసూలు చేశారో.. అవి బాస్ కు ఎలా అందజేశారో.. ఏ1 అయిన ఆనాటి ముఖ్యమంత్రికి దగ్గరగా ఉండే ఏ2 స్పష్టంగా చెప్పారని వివరించారు.

# 'రంగు పడుద్ది'... హోలీ వేళ సజ్జనార్ మార్క్ వార్నింగ్!

**హైదరాబాద్:**దేశవ్యాప్తంగా హోలీ సంబరాల్లో ప్రజలు మునిగి తేలుతున్నారు. యువత హోలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని చెబుతున్నారు. ఈ సమయంలో "రంగు పడుద్ది" అంటూ ఎక్స్ వేదికగా ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి పోస్ట్ దర్శనమిచ్చింది. అనంతరం వైరల్ గా మారింది. ఇంతకూ ఆ పోస్ట్ ఎందుకంటే... "బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే..." జరిగే పరిణామాలను హెచ్చరిస్తూ!అవును... జూదం ఆడి బాగుపడిన వ్యక్తి ఎవరూ ఉండరని పెద్దలు చెబుతుంటారు. ఎప్పుడూ జూదం ఆడించేవాళ్లే బాగుపడతారు తప్ప.. జూదం ఆడేవాళ్లు కాదని చెబుతుంటారు. వాస్తవానికి ఒకప్పుడు పట్టణాల్లో గుర్రపు పందేలు వంటివి భారీ జూదాలుగా ఉంటే... గ్రామాల్లో పేకాట, గుండాట, కోడి పందేలు వంటివి చాలా కుటుంబాలను రోడ్లపైకి తెచ్చేశాయని చెబుతారు.అయితే ప్రస్తుతం ఈ జూదం రూపం మార్చుకుంది.. ఆన్ లైన్ లో బెట్టింగ్ యాప్స్ రూపంలో



పట్టణాలు, నగరాలు, మెట్రో పాలిటన్లు, గ్రామాలు అనే తారతమ్యాలేమీ లేకుండా ఎన్నో కుటుంబాలను బలితీసుకుంటున్న పరిస్థితి. ఇక ప్రధానంగా ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే ఈ బెట్టింగ్ యాప్ ల సందడి మామూలుగా ఉండదని అంటారు. ఈ సమయంలోనే సజ్జనార్ ఈ విషయాన్ని ఓ క్యాంపెయిన్ లా నడుపుతున్నారు!ప్రధానంగా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు అమాయకపు యువతను లక్ష్యంగా చేసుకొని బెట్టింగ్ యాప్ ల వైపు మళ్లిస్తున్నారనే విషయం సంచలనంగా మారింది. అలాంటి వారి విషయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ తనదైన శైలిలో బుద్ది చెబుతున్నారు. ఇలాంటివాటిని ప్రమోట్ చేసే ఇన్ ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు లకు సూచిస్తున్నారు.ఈ క్రమంలో... హోలీ పండుగ సంద ర్భంగా ఎక్స్ వేదికగా వార్నింగ్ ఇచ్చారు ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్. ఇందులో భా గంగా... బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసేవారికి రంగు పడు ద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా అలాంటి వారిని ఎంత మందిని బ్లాక్ చేశారో చెప్పాలంటూ యూజర్లను సజ్జనార్ తన ప్రశ్నించారు.

# ఆశలు ఇంకా ఉన్నాయంటున్న యనమల



**హైదరాబాద్:**తెలుగుదేశం పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా మాజీ మంత్రి యనమల రామక్రిష్ణుడు ఉన్నారు. ఆయన 1983 నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ గా పార్టీలో మేధావి వర్గం ప్రతినిధిగా అన్ని విధాలుగా యనమల కనిపిస్తారు.వీటికి మించి ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితులుగా ఉంటారు. బాబు యనమల మధ్య అరమరికలు లేని స్నేహం ఉంది. బాబు సీఎం అయితే యనమల ఆర్థిక మంత్రిగా పక్కన ఉండాల్సిందే. అయితే ఈ సంప్రదాయం తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో లేకుండా పోయింది.ఇక యనమల విషయం చూస్తే ఆయన ఇపుడు ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు. తాజాగా అయిదు ఎమ్మెల్సీ సీట్లు శాసనమండలిలో ఖాళీ అయితే అయిదూ భర్తీ అయ్యాయి. అందులో యనమల సీటు కూడా ఉంది. ఆ విధంగా ఆయన ఈ నెలాఖరులో మండలి నుంచి సీనియర్ సభ్యుడిగా పదవీ విరమణ చేయనున్నారుమరి యనమల రాజకీయం ఏ విధంగా సాగుతుంది, ఆయన ఏమి చేయబోతారు అన్నది అందరిలోనూ ఉన్నవే. రాజకీయ వర్గాలలో అయితే యనమలకు మళ్ళీ ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం ఒక పెద్ద చర్చగానే ఉంది. దానికి బదులు యనమలే చెప్పేశారు. అసెంబ్లీ లాబీలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్తు రాజకీయ జీవితం గురించి వివరించారు.తనకు పార్టీ రెండు సార్లు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందని ఆయన గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలియచేశారు. ఇక తాను ఎమ్మెల్సీగా రిటైర్ అయినట్లే అన్నారు. అదే సమయంలో తనకు రాజ్యసభకు వెళ్ళాలని ఉందన్న కోరికను పెద్దాయన బయటపెట్టారు. భవిష్యత్తులో పార్టీ తనకు ఆ అవకాశం ఇస్తే రాజ్యసభ సభ్యుడు అవుతాను అని ఆయన అన్నారు.అది కాదూ కూడదు అనుకుంటే ఇక రాజకీయాల నుంచి పూర్తిగా రిటైర్ అయి విశ్రాంత జీవితం గడుపుతాను అని ఆయన చెప్పారు. పదవీ విరమణ తరువాత ఏమి చేస్తారు అని తనను అడుగుతున్న శ్రేయోభిలాషులు, మిత్రులకు తాను ఇదే చెబుతున్నాను అని ఆయన అన్నారు.ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన రోజున చంద్రబాబు తనకు ఫోన్ చేసి అన్నీ చెప్పారని అభ్యర్థుల ఎంపికను తాను స్వాగతించానని యనమల చెప్పడం విశేషం. ఇదే సందర్భంలో ఆయన మరో కామెంట్ కూడా చేశారు. రాజకీయాలు ప్రస్తుతం చాలా ఖరీదు అయిపోయాయని అన్నారు. అది ప్రజాస్వామ్యానికి మంచివి కానే కాదని అన్నారు.ఇవన్నీ పక్కన పెడితే యనమల ఆశలు రాజ్యసభ సీటు మీద ఉన్నాయని తెలుస్తోంది. 2026లో ఏపీ నుంచి నాలుగు ఎంపీ సీట్లు ఖాళీ అవుతాయి. మరి ఇందులో యనమలకు ఒకటి ఇస్తారా అన్నది చర్చగా ఉంది. టీడీపీలో సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు కొత్త వారికి చాన్స్ ఇచ్చే పద్ధతి సాగుతోంది. దాంతో యనమల ఆశలు ఎంతమేరకు నెరవేరుతాయన్నది చూడాలి. ఏది ఏమైనా యనమల అయితే ఈ నెలాఖరు నుంచి ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు అన్నది అయితే రూఢీగా తెలుస్తున్న విషయం.

# బ్రెజిల్ లో ఒంగోలు అవు సందడి మామూలుగా లేదు..

**బ్రెజిల్ :**ఒంగోలు జాతి పశువుల ప్రత్యేకతల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనే సంగతి తెలిసిందే. దేశవిదేశాల్లో ఈ జాతి పశువుల సందడి పీక్స్ లో ఉంటుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతీ పశువు రికార్డ్ ధర పలికినట్లు మీడియాలో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇంతకూ ఈ ఆవు ధర ఎంతో తెలుసా?.. అక్షరాలా రూ.41 కోట్లు!అవును... బ్రెజిల్ మార్కెట్ లో ఒంగోలు జాతి ఆవు ధర రూ.41కోట్లు పలకడం ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బ్రెజిల్ లో నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతీ ఆవు (వియాటినా 19 రకం) ఈ అధిక ధరకు అమ్ముడై, ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఆవుగా రికార్డ్ సృష్టించిందంటూ కథనాలు వచ్చాయి.వివరాల్లోకి వెళ్తే... ఒంగోలు జిల్లా కేంద్రానికి సుమారు 12 కి.మీ. దూరంలోని "కరవది" గ్రామం ఒకప్పుడు ఒంగోలు జాతి పశువులకు పెట్టింది పేరు. 1960ల్లో ఈ ఊరికి చెందిన పోలవరపు హనుమయ్య.. ఓ బ్రెజిల్ దేశస్తుడికి ఆవును, ఎద్దును అమ్మగా.. వాటి సంతతికి చెందిన ఆవు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్ లో రికార్డ్ ధర పలికింది.దీంతో... పోలవరపు చెంచురామయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మాజీ సర్పంచ్ పోలవరపు వెంకట్రామయ్య... తమ గ్రామానికి చెందిన ఆవు వల్ల దేశానికి,



రాష్ట్రానికి గొప్ప పేరు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఇదే సమయంలో... ఇప్పటికే ఆ ఎద్దు వీర్యాన్ని బ్రెజిల్ లో భద్రపరిచారని ఒంగోలుకు చెందిన రైతు, డాక్టర్ చుంచు చెలమయ్య అన్నారు!తెల్లని శరీరం, చూపరులను ఆకట్టుకునే మూపురం, రంకెల్లో రాజసం కలగలిపిన ఈ ఒంగోలు జాతి పశువులు సుమారు 1100 కేజీల బరువుతో బలిష్టంగా ఉంటాయి. ఇవి ఎలాంటి వా తా వా ర ణా న్ని నా తట్టుకుంటాయి.. అంత తొందరగా అనారో గ్యానికి గురికావని, చురుగ్గా ఉంటాయని చెబుతు న్నారు.అయితే... ఒకప్పుడు బ్రెజిల్ దేశానికి ఎక్కువగా ఎద్దులను ఎగుమతి చేసిన "కరువది"లోనే ఇప్పుడు ఆ ఎద్దులు ఎక్కువగా లేవని ఆ ఊరికి చెందిన రైతులు వాపోతుండటం గమనార్హం. దీంతో... ఒంగోలు జాతి గిత్తల కోరుతున్నారు.

# వర్మను జనసైన్యం రెచ్చగొడుతోందా ?



**పిఠాపురం :**పిఠాపురం వర్మ అంటే ఆయనే. అంతకు ముందు ఆయన టీడీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ గా అంతా వ్యవహరించేవారు. కానీ ఎప్పుడైతే పవన్ పిఠాపురంలో పోటీకి దిగాలనుకున్నారో ఆ మీదట పిఠా పురంలో వర్మ అనుచరులు రచ్చ చేశారో ఇక అక్కడ నుంచి ఆయన పేరు పిఠాపురం వర్మ గా మారుమోగుతోంది.పవన్ ని ఎన్నికల్లో గెలిపించి తాను పిఠా పురానికి అనధికార ఎమ్మెల్యేగా ఉండవచ్చు అని భావించారో ఏమో కానీ వర్మ 2024 ఎన్నికల్లో జనసేనాని విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా భావించి భుజాలకు ఎత్తుకున్నారు. పవన్ ఇమేజ్, కూటమి బలం, వర్మ పలుకుబడి అన్నీ కలసి ఏకంగా డెబ్బై వేల మెజారిటీ పవన్ కి దక్కింది. ఇది నిజంగా గ్రేట్ అనే చెప్పాలి. పిఠాపురం చరిత్రను పవన్ అలా తిరగరాశారు.మరి దానిని తన వరకూ కారణం అయిన వర్మకు దక్కిందేంటి అంటే శూన్య హస్తమే అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే తొలి విడతలోనే ప్రాధాన్యతను ఇచ్చి ఎమ్మెల్సీ పదవి కట్టబెడతామని పెద్దలు హామీ ఇచ్చారు. దానిని వర్మ కూడా నమ్మారు.తీరా ఏడు ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయినా అందులో జనసేనకు రెండు బీజేపీకి ఒకటి వెళ్ళాయి కానీ వర్మకు మాత్రం ఒక్క సీటూ ఇవ్వలేదు. దాంతో వర్మ చాలా బాధలో ఉన్నారు. పదవి లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తామని చెప్పడం రాజకీయంగా పడికట్టు పదంగా ఉండొ చ్చేమో కానీ నిజంగా చూస్తే కనుక ఎమ్మెల్సీ పదవి దక్కక పోవడం వర్మకు నిద్రలేని రాత్రులనే తెప్పిస్తోందని అంటు న్నారు.ఈ నేపథ్యం నుంచి చూసినపుడు అసలే బాధలో ఉన్న వర్మకు మరింత రెచ్చగొట్టేలా జనసైనికులు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఎమ్మెల్సీగా నెగ్గిన నాగబాబుకు ఘన స్వాగ తం, ఆయనకు ఘన సన్మానం అంటూ పిఠాపురం నిండా వెలసిన ఫ్లెక్సీలు జనసైనికుల ఉత్సాహంగా ఉన్నా వర్మ అండ్ కోకు మాత్రం అవి పుండు మీద కారం చల్లినట్లుగానే ఉన్నాయని అంటున్నారు.వర్మకు హామీ మేరకు ఎమ్మెల్సీ దక్కలేదు, పొత్తులో భాగంగా ఎమ్మెల్యే కావాల్సిన చాన్స్ పోయింది. అలా పవన్ ఎమ్మెల్యేగా నెగ్గి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. నాగబాబు ఎమ్మెల్సీ అయి రేపో మాపో మంత్రి కాబోతున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురం అంతా జనసేన హవా కనిపిస్తోంది. జనసేన అడ్డా పిఠాపురం అని నాదెండ్ల మనోహర్ ప్రకటించేశాక వర్మకు రాజకీయ భవిష్యత్తు దర్శనం ఈపాటికి కలిగే ఉండాలని అంటున్నారు.అయినా వేచి చూసే ధోరణిలో ఉన్న వర్మ అండ్ కోకు ఇపుడు జనసైనికులు అతి ఉత్సాహం పొలిటికల్ ర్యాంగింగ్ నే తలపిస్తోంది అని అంటు న్నారు. దీంతో తట్టుకోలేకపోతోందట వర్మ అనుచర వర్గం. తనకు పదవి రాలేదు అన్న బాధ కంటే జనసైన్యం చేసే ర్యాగి ంగే ఎక్కువగా బాధపెడుతోందిట.ఇంకో వైపు చూస్తే పిఠా పురంలో టీడీపీ హవా ఎక్కడా కనిపించడం లేదు. వారికి పనులు సాగడంలేదు. ఎటు చూసినా జనసేనదే పెత్తనం అయిపోయింది. దాంతో వర్మ అనుచరులు అభిమానులు ఇదేమి రాజకీయమో అని కలవరం చెందుతున్నారుట.

# సికింద్రాబాద్‌లో 4 ప్రధానమైన రైళ్లకు స్టాప్స్ రద్దు.. చర్లపల్లికి మార్పు



**హైదరాబాద్ :**హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై రోజురోజుకు తీవ్ర ఒత్తిడి పెరిగిపోతోంది. దీంతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యామ్నాయంగా మరో రైల్వే టెర్మినల్ ఉండాలని భావించి చర్లప ల్లిని ఎంచుకున్నారు. 100 సంవత్సరాల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ నగరంలో మరో రైల్వేస్టేషన్ సరికొత్తగా రూపుది ద్దుకుంది. చర్లపల్లిలో మొత్తం తొమ్మిది ప్లాట్ ఫామ్స్ ఉన్నాయి. టెర్మినల్ అభివృద్ధి కోసం రూ.450 కోట్లు ఖర్చుపెట్టారు. దీంతో చర్లపల్లి నాలుగో అతిపెద్ద రైల్వేస్టేషన్ గా రూపుదాల్చింది. ఈ క్రమంలోనే కొన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపడంతోపాటు మరికొన్నిరైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. తాజాగా మరో నాలుగు రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ తీసేసి చర్లపల్లికి మార్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను రూ.720 కోట్లతో విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దే పనులు జరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.విశాఖపట్నం–లింగంపల్లి, లింగపల్లి–విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కు శాశ్వతంగా బేగంపేట, సికింద్రాబాద్ స్టాప్స్ రద్దు చేశారు. ఈ రైలు లింగంపల్లి నుంచి సనత్ నగర్, అమ్ముగూడ మీదుగా చర్లపల్లికి చేరుకుంటుంది. సికింద్రాబాద్ లో ఉదయం ఏడుగంటలకు బయలుదేరే ఈ రైలు ఎక్కాలంటే వచ్చే నెల 25వ తేదీ నుంచి చర్లపల్లి వెళ్లాల్సిందే. ఏప్రిల్ 25వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.తిరుపతి – ఆదిలాబాద్, ఆదిలాబాద్ – తిరుపతి మధ్య నడుస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26 నుంచి చర్లపల్లి టెర్మినల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. చర్లపల్లి, బొల్లారం మీదుగా ఈ రైళ్లు నడుస్తాయి.కాకినాడ – లింగంపల్లి, లింగంపల్లి – కాకినాడ మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్లు ఏప్రిల్ 2 నుంచి జులై 1 వరకు చర్లపల్లి మీదుగా నడుస్తాయి.కాజీపేట నుంచి నడిచే హడప్సర్, హడప్సర్ నుంచి కాజీపేట మధ్య నడిచే ఎక్స్ ప్రెస్ రైలును కూడా సికింద్రాబాద్ వచ్చే పనిలేకుండా చర్లపల్లి మీదుగా దారిమళ్లించారు.ఈ నాలుగు రైళ్లతోపాటు ఇప్పటికే చెన్నై సెంట్రల్ – హైదరాబాద్, హైదరాబాద్ –చెన్నై సెంట్రల్ మధ్య నడిచే రైలును, గోరఖ్ పూర్ –సికింద్రాబాద్, సికింద్రాబాద్ –గోరఖ్ పూర్ మధ్య నడిచే రైళ్ల ను కూడా శాశ్వతంగా చర్లపల్లికి మార్చారు. ఈ రైళ్లను అందుకోవడానికి వీలుగా ప్రయాణికులకు ఎంఎంటీఎస్ రైళ్లను అనుసంధానంగా నడుపుతున్నారు.

# హైడ్రా ఉద్దేశం ఏంటీ? దీని వల్ల ప్రయోజనం ఎంత?

**హైదరాబాద్ :** ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజావాణి వ్యవస్థ పనిచేస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ వ్యవస్థ ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అయితే, ఈ వ్యవస్థ సమర్థంగా పని చేయాలంటే సంబంధిత అధికారులు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందని హైడ్రా సంస్థ ప్రతినిధి రంగనాథ్ తెలిపారు. హైడ్రా సంస్థ ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చి, ప్రజావాణి ద్వారా లభిస్తున్న ఫిర్యాదులను సమీక్షిస్తూ, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తోంది. హైడ్రా రంగనాథ్ తాజాగా హైడ్రా గురించి కీలక విషయాలు బయటపెట్టారు. హైడ్రాలో ప్రజావాణి పాత్ర ఎంత.? హైడ్రా ఆశయం ఏంటి? ఏం చేస్తామో చెప్పారు. రంగనాథ్ మాట్లాడుతూ "ప్రభుత్వానికి గుర్తింపు రావాలంటే అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయాలి. ప్రజల సమస్యలు విన్నా, పరిష్కారం లేకుంటే ప్రజాస్వామ్యం తన విలువ కోల్పోతుంది" అని వ్యాఖ్యానించారు.

బుధవారం జరిగిన ప్రజెంటేషన్‌లో, హైడ్రా అధికారుల పనితీరుపై కమిషనర్ రంగనాథ్ సమగ్ర వివరాలు అందించారు. ప్రజలకు అన్ని విధాలుగా సహాయంగా ఉండేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు తావులేదని స్పష్టం చేశారు.ఇప్పటి వరకు హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులలో దాదాపు 10,000 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్న కమిషనర్, వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత చెరువులు, శిఖం భూముల్లో ఆక్రమణలు తగ్గాయని వెల్లడించారు.సిటీని పరిశు భ్రంగా ఉంచేందుకు హైడ్రా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించి, బాధితులు అక్కడే తమ ఫిర్యాదులు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేయనున్నట్టు రంగనాథ్ వెల్లడించారు.హైడ్రాకు రోజురోజుకు భారీగా ఫిర్యాదులు వస్తున్నాయని కమిషనర్



రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఆఫీసుకు నేరుగా వచ్చి ఫిర్యాదు చేసే వారి సంఖ్య పెరుగుతుండగా, ఆన్‌లైన్‌లో కూడా అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అందుకు తగిన విధంగా వాటిని పరిష్కరించేందుకు హైడ్రా అధికారులు వేగంగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు తెలియజేయవచ్చు. అనేక సమస్యలు ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతున్నప్పటికీ, కొన్ని సమస్యలు నిర్లక్ష్యంగా మిగిలిపోతున్నాయని హైడ్రా సంస్థ తెలిపింది. హైడ్రా సంస్థ లక్ష్యం ప్రభుత్వ భూములను కాపాడడం.. ప్రజలకు తగిన సాయం అందించడమని రంగనాథ్ స్పష్టం చేశారు. "మేము ప్రజా సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచిస్తాం. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా పనిచేసేలా చేయడమే మా ఆశయం" అని అన్నారు. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను అధికారులు సమర్థంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కోరారు. అధికారులు తమ పనిని నిబద్ధతతో చేస్తేనే, ప్రజలకు న్యాయం జరుగుతుందని, అప్పుడు ప్రభుత్వానికి నిజమైన గుర్తింపు వస్తుందని హైడ్రా రంగనాథ్ తెలిపారు.'ప్రజావాణి' కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు స్పందిస్తూ, హైదరాబాదు విపత్తు ప్రతిస్పందన మరియు ఆస్తి సంరక్షణ సంస్థ కమిషనర్ ఏవి రంగనాథ్, వివిధ ప్రాంతాల్లో ఫీల్డ్ తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు , జలమార్గాల అడ్డంకుల సమస్యలను పరిశీలించేందుకు ఆయన ఈ పరిశీలనలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఫీల్డ్ తనిఖీలు నిర్వహించారు.అల్వాల్ మండలం – తిరుమలగిరి గ్రామం:తిరుమలగిరి గ్రామంలోని లోతుకుంట ప్రాంతంలో ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలపై కమిషనర్ రంగనాథ్ తనిఖీ నిర్వహించారు. ఈ భూమి జనరల్ ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదేనని ఉన్నప్పటికీ, కొంత మంది వ్యక్తులు దానిపై హక్కు కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇది 100 ఎకరాలకు పైగా విస్తరించి ఉండగా, భూవివాదం పరిష్కారం అయ్యే వరకు ఇక్కడ ఎలాంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయొద్దని అధికారులకు ఆదేశించారు.గండిమైసమ్మ మండలం – దుండిగల్ గ్రామం:దుండిగల్ గ్రామంలో ఉన్న లింగం చెరువు కాలువ పరిసరాలను కమిషనర్ పరిశీలించారు. బుబ్బఖాన్ చెరువు అధిక నీటిని విడుదల చేసే వీర్ , స్లూయిస్ మార్గంలో అక్రమ నిర్మాణాలు కట్టడంతో కాలువ ప్రవాహం నిరోధించబడిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాల్లో వరదలు సంభవిస్తున్నాయని నివేదించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరముందని, ప్రజలు – రియల్ ఎస్టేట్ సంస్థలు కలిసి సమిష్టిగా పరిష్కారం కనుగొనాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు.హఫీజ్‌పేట ప్రాంతం:హఫీజ్‌పేట సమీపంలో తనిఖీ సందర్భంగా ప్రభుత్వం యొక్క భూమిపై అక్రమ ఆక్రమణలపై స్థానికుల ఆందోళనలకు కమిషనర్ రంగనాథ్ స్పందించారు. బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు పథకంలో లబ్దిదారులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి ఉన్నారా అనే విషయాన్ని అధికారులు పూర్తిగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు.ప్రజావాణి వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, ప్రజా ఆస్తులను రక్షించడమే చేశాయి.

# వాతావరణంలో అనూహ్య మార్పులు బిగ్ అలర్ట్..!!

**నిర్మల్ జిల్లా :**వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికీ పలు ప్రాంతా ల్లో తెల్లవారు జామున మంచు కనిపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచి కొడుతోంది. సూరీడు నిప్పులు చెరుగుతున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. కోస్తాతో పాటుగా తెలంగాణలోని నిర్మల్ జిల్లా లింగా ర్‌లో అత్యధికంగా 40.7 డిగ్రీలు నమోదైంది. అత్యల్పంగా హైదరాబాద్‌లో 38.6 డిగ్రీలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, ఈ రోజు.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.ఆవర్తనం కారణంగాహిందూ మహాసముద్రంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని కారణంగా ఏపీలోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అనేక చోట్ల వేడి వాతావరణం నెలకొంది. కోస్తా జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. నంద్యాలలో 40.2 డిగ్రీలు, అనంతపురం.. నందిగామలో 40.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, ఈ నెల 16వ తేదీ వరకు కోస్తాలో అనేక ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తాయని.. రాయసీమలో వేడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది.తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు అప్పుడే 40 డిగ్రీలు దాటేశాయి. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో గురువారం 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాది ఇదే



రోజు కేవలం రెండు జిల్లాల్లోనే 40 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలోని దాదాపు సగం జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి.నిర్మల్‌జిల్లా కడ్డం పెద్దూర్ మండలం లింగాపూర్‌లో గురువారం రాష్ట్రంలోనే అత్యధికంగా 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటిదాకా ఇదే అత్యధికం. ఇక, రాష్ట్రంలోనే అత్యల్పంగా హైదరాబాద్‌లో గురువారం 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేం ద్రం.. శుక్ర, శనివారాల్లో పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. మిగిలిన జిల్లాలకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో పగ టి ఉష్ణోగ్రతలు సగటున 38–41 డిగ్రీల మధ్య, రాత్రిపూట 19–23 డిగ్రీ ల మధ్య నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. దీంతో, వాతావరణంలో వస్తున్న మార్పులతో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రధానం గా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. ఇక, రెండు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత కారణంగా ఒంటి పూట బడులు ప్రారంభించారు.

# లీలావతి ఆస్పత్రిలో క్షుద్ర పూజలు... ఈడీ ఎంట్రీ ఎందుకంటే..?



**ముంబై :**ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రికి సంబంధించిన పలు షాకింగ్ విషయాలు తెరపైకి వచ్చాయి. ఇందులో భాగంగా.. ఆస్పత్రిలోని ట్రస్టీల కార్యాలయం కింద మానవ ఎముకలు, పుర్రెలు, వెంట్రుకలు, కలశాలు కనిపించాయని చెబుతున్నారు. దీంతో.. క్షుద్ర పూజల అంశం తెరపైకి వచ్చింది. ఇదే సమయంలో.. రూ.1500 కోట్లకు పైగా స్కామ్ జరిగిందని అంటున్నారు.అవును... ముంబైలోని ప్రతిష్టాత్మక లీలావతి ఆస్పత్రిని నిర్వహిస్తున్న లీలావతి కీర్తిలాల్ మొహతా మెడికల్ ట్రస్ట్, మాజీ ట్రస్టీలు, సంబంధిత వ్యక్తులు రూ.1,500 కోట్లకు పైగా దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, బాంద్రా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు దాఖలు చేసినట్లు పీటీఐ నివేదించింది. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.ఇదే సమయంలో.. ఆస్పత్రి ఆవరణలో క్షుద్ర పూజలు నిర్వహించబడిందని కూడా ట్రస్ట్ ఆరోపిస్తోంది. ఆస్పత్రిలోని ఆర్థిక రికార్డుల ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పీటీఐ వార్తాసంస్థ నివేదిక ప్రకారం... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు ట్రస్ట్ మాజీ ట్రస్టీలపై పలు ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేసింది!ఈ సందర్భంగా స్పందించిన ఎల్.కే.ఎం.ఎం.టీ. పర్మనెంట్ రెసిడెంట్ ట్రస్టీ ప్రశాంత్ మొహతా... బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు తాము ఫిర్యాదులు దాఖలు చేశామని.. అవి ఎఫ్.ఐ.ఆర్.లుగా మారాయని.. మాజీ ట్రస్టీలు, ఇతర సంబంధిత వ్యక్తులపై మూడు కంటే ఎక్కువ ఎఫ్.ఐ.ఆర్.లు దాఖలు చేయబడ్డాయని తెలిపారు.ఇదే సమయంలో.. తాము నిర్వహించిన ఆడిట్ లో అక్రమ ట్రస్టీల బృందం రూ.1,500 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా వెల్లడైందని.. ఈ డబ్బును మాజీ ట్రస్టీలు స్వాహా చేశారని.. వీరిలో ఎక్కువ మంది ఎన్నారైలు, దుబాయ్, బెల్జియం నివాసితులు ఉన్నారని మొహతా ఆరోపించారని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేయాలని మొహతా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ను అభ్యర్థించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. ఆస్పత్రి ప్రాంగణంలోని క్షుద్ర పూజలపైనా స్పందించిన ఆయన... అక్కడ వెంట్రుకలు, ఎముకలు, పుర్రెలతో ఏడు కంటే ఎక్కువ కలశాలు కనుగొన్నామని అన్నారు. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది!

# ఏపీలో ఫ్రీ గ్యాస్ సిలెండర్లు తీసుకునే వారికి అలర్ట్..! ఇలా చేయకపోతే కట్..!




ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఏడాదికి మూడు ఫ్రీ గ్యాస్ సిలెండర్లను ప్రభుత్వం ఇస్తోంది. గతేడాది ప్రారంభించిన ఈ పథకం అమల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకం దీపం 2 పథకం లబ్దిదారులకు ఏడాదికి మూడు సిలెండర్లు కొన్ని షరతులతో ఉచితంగా కేటాయిస్తున్నారు. అయితే ఈ పథకం లబ్దిదారులకు ప్రభుత్వం తాజాగా కీలక సూచన చేస్తోంది. దీన్ని పాటించకపోతే మాత్రం ఇందులో ఓ గ్యాస్ సిలెండర్ కట్ కావడం ఖాయం.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం–2 పథకం లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చేవి మూడు సిలెండర్లు అయినా వాటిని సకాలంలో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఇప్పటివరకు గ్యాస్ సిలిండర్ తీసుకోని వారు మార్చి చివరి కల్లా తొలి సిలిండర్‌ను బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. లేదంటే మూడు సిలిండర్లలో ఒకటి కోల్పోతారని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు గ్యాస్ బుక్ చేసుకోనివారికి ఇదే చివరి అవకాశమని తెలిపారు.ఏడాదికి ఇస్తున్న మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లలో భాగంగా ఏప్రిల్ నుంచి రెండో సిలిండర్ బుకింగ్ లు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో తొలి సిలెండర్ బుకింగ్ కోసం ఇచ్చిన గడువు మార్చి నెలాఖరుతో ముగియనుంది. కాబట్టి ఈ పథకం లబ్దిదారులు ఇప్పటివరకూ సిలెండర్ బుక్ చేసుకోకపోతే మాత్రం వెంటనే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకూ రాష్ట్రంలో 97 లక్షల మంది లబ్ధిదారులు ఉచిత గ్యాస్ బుక్ చేసుకున్నట్లు అధికారులు చెప్తున్నారు.

# మళ్లీ అపచారం తిరుమల శ్రీవారి ఆలయం పైనుంచి వెళ్లిన విమానాలు

**తిరుమల :**తిరుమల శ్రీవారి ఆలయానికి సమీపంగా గురువారం ఒక్క రోజులోనే ఎనిమిది విమానాలు ప్రయాణించినట్లు అధికారులు వెల్లడించారు. ఇవన్నీ ఉదయం 7.15 నుంచి 8 గంటల మధ్యలో వెళ్లినట్లు గుర్తించారు. ఆగమ శాస్త్రం ప్రకారం, శ్రీవారి ఆలయంపై ఎలాంటి విమాన రాకపోకలు జరగకూడదని నిబంధన ఉంది. కానీ, ఇటీవలి కాలంలో విమానాలు ఆలయ సమీపంగా వెళ్లిన ఘటనలు పెరిగిపోతున్నాయి.

ఈ విషయంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇప్పటికే కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. గతంలోనూ ఇదే సమస్యపై హోం మంత్రి అనిత స్పందించి, ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ఉపరితలంపై విమానాలు ప్రయాణించరాదని, దీనిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

– శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయంతిరుమలలో టోకెన్లు లేకుండా భక్తులు శ్రీవారి సర్వదర్శనం చేసుకునేందుకు 18 గంటల



సమయం పడుతోంది. స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న ఒక్క రోజులోనే 51,148 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులలో 21,236 మంది తలనీలాలు సమర్పించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం,
17 మార్చి 2025



## క్రికెట్ ఫైనల్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్





**కొందుర్గు, మార్చ్16:** వెంకిర్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు మానసిక, శారీరక వికాసానికి అవసరం. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ఎంతో ప్రోత్సాహకరం" అని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువ క్రీడాకారులు, బీసీ సేన సభ్యులు పాల్గొన్నారు. విజేతలకు ప్రశాంత్ ముదిరాజ్ ట్రోఫీలు అందజేసి, భవిష్యత్తు లో మరింత గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్ల సాకారం అవుతుంది

**- ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్- కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**కేశంపేట, మార్చ్16:** సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని కేశంపెట్ మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్. పోమాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులతో పాటు, కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులతో ఆటో యూనియన్ సభ్యులు

**- ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు**

**నర్సింహులపేట,మార్చి16:**ఆదివారం మండల కేంద్రంలోని మజీద్ లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఉపవాసమున్న ముస్లింలకు పండ్లు,స్వీట్ లు తినిపించి విరమింప చేశారు.మతగురువు మౌలం సాబ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,ఆటో యూనియన్ అధ్యక్షుడు బొమ్మగాని సురేష్,బత్తుల రమేష్ కొండబత్తిని రమేష్,మధు,కిషోర్,ముత్యాల సంతోష్,ఉపేందర్,సాయిలు, సుధాకర్,ఉమేష్,శ్రీపాల్,సమ్మెట. రమేష్,బాల్నె శ్రీనువాస్,సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రముఖులు

**● హైదరాబాదు నుండి వచ్చిన ప్రముఖ హైకోర్టు లాయర్ వనజ వారి తండ్రి**



**మరిపెడ మార్చి 16:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ప్రముఖులు హైకోర్టు లాయర్ గా పనిచేస్తున్నటువంటి వనజ మరియు వారి తండ్రి రిటైర్డ్ టీచర్ హైదరాబాదు నుండి ప్రత్యేకంగా వచ్చి గ్రామంలోనీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామంలో ఇంత పెద్ద విగ్రహాన్ని ఒక కులనికి సంబంధించిన ఆత్మగౌరవాన్ని గ్రామంలో నిల్పోబెట్టడం అంటే అంత ఆషామాషీ కాదు ముఖ్యంగా ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ముందుకొచ్చి నా విగ్రహ దాత భూ రక్ష ఫౌండేషన్ చైర్మన్ బయ్య సోమన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు అన్ని కులాల హక్కుల కోసం పోరాటం సర్దార్ పాపన్న గౌడ్ స్వాతంత్ర్య సమరంలో ప్రత్యేకమైన స్థానం సంపాదించిన గొప్ప యోధుడు. ఆయన కేవలం గౌడ్ కులానికే కాకుండా అన్ని కులాల ప్రజల హక్కుల కోసం పోరాడారు. బహుజనుల శ్రేయస్సు, సామాజిక సమానత్వం, మరియు ఆర్థిక స్వావలంబన కోసం ఆయన చేసిన కృషి అనితరసాధ్యం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం చేసిన పోరాటాలు 17వ శతాబ్దంలో కుల వివక్ష, నైజాం మరియు మొగల్ పాలనలో వివక్షకు వ్యతిరేకంగా పోరాటం కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతాలలో ప్రజల కోసం స్వతంత్ర పాలన నెలకొల్పే ప్రయత్నంఅన్ని కులాల ప్రజలను ఏకం చేసి, అన్యాయ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు భారతీయుల హక్కుల కోసం ఆయుధాలను ఎత్తి పోరాడిన ధీరుడు స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన మహా నాయకుడికి ఇలాంటి మహా నాయకుడికి మనమందరం కృతజ్ఞతలు తెలుపుదాం సర్దార్ సర్వాయి పాపన్నను గౌరవించడం మన బాధ్యత సామాజిక సమానత్వం కోసం పనిచేయాలి అన్ని కులాలను సమానంగా చూడాలి పాపన్న గౌడ్ వారసత్వాన్ని కొత్త తరాలకు తెలియజేయాలి విద్య, వ్యవసాయం, స్వయం ఉపాధిలో అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు సర్దార్ పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ప్రజలకు వెలుగునీడగా నిలిచిన ధీరుడు సమాజ మార్పు కోసం మనం కూడా ముందుకు రావాలి అన్నారు ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్ వనజ వారి తండ్రి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు గౌడ కుల అధ్యక్షులు రేఖ శ్రీను బిజెపి జిల్లా నాయకులు భింగి రమేష్ యాదవ్ మద్ది వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు శుభవార్త

**● భూమిలేని ప్రజలందరి కోసం మాభూమి పేరుతో లక్ష కిలోమీటర్ల రథయాత్ర ● ధర్మ సమాజ్ పార్టీ విశారదన్ మహరాజ్**





**షాద్ నగర్, మార్చ్16:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేంద్రంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచాల బిక్షపతి హాజరై మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో 90% ప్రజల కోసం బీసీ ఎస్సీ ఎస్టీ హక్కులు మరియు రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో ఈ రాష్ట్రంలో భూమిలేని ప్రజలందరి కోసం మాభూమి పేరుతో లక్ష కిలోమీటర్ల రథయాత్ర ఏప్రిల్ 14 - 2025 న ఆదిలాబాద్ లో పదివేల కార్లతో ఈ రథయాత్ర భారీ బహిరంగ సభ ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రం మొత్తం కొనసాగించి ఈ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్నటువంటి ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్ని మోసలను వివరించి ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై గత ప్రభుత్వం చేసిన మోసాలను వివరించి ప్రజలను చైతన్యం చేస్తూ రాజ్యాంగం ప్రకారం మాకు కావాల్సిన అన్ని రంగాలలో సమానవాట కోసం ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ప్రజలందరికీ రాజ్యాంగం ప్రకారం సమాన వాటా పంచుతావా లేదా సీఎం పీఠం నుంచి దిగిపో మిస్టర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర కొనసాగుతుంది. కావున ఈ యాత్రలో మూడున్నర కోట్ల మంది పాలుపంచుకోవాల్సిందిగా ధర్మ సమజ్ పార్టీ పిలుపునిస్తుంది. ఈ ప్రభుత్వం ప్రజలందరికీ ఇవ్వాల్సిన విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు తో పాటు ఆనేక రకమైన వాటా ఇవ్వకపోతే బీసీ ఎస్సీ ఎస్టీ మన ప్రజలందరం భారత రాజ్యాంగం ద్వారా చైతన్యం అయ్యి ధర్మ సమాజ్ పార్టీ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో ద్వారా మనమే రాజ్యాన్ని స్థాపిద్ధం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గంట్లవెల్లి రాకేష్, కో కన్వీనర్ లు అహ్మద్ పాషా, లాలయ్య ముదిరాజ్, సింగాపాక నర్సింలు, కోశాధికారి రాజు, శ్రీను, జిల్లా మీడియా ఇన్చార్జి నరేష్, కొందుర్గ్ మండల్ కన్వినర్ రవీందర్ కేశంపేట్ మండల్ కన్వినర్ మహిపాల్, తలకొండపల్లి మండల్ కన్వినర్ జగన్, తో పాటు పలు మండలాల నాయకులు మల్లేష్, పెంటయ్య, యాదయ్య, శ్రీశెలం, శ్రీను, సురేష్, మల్లేష్, యాదగిరి, రాజు, శశి , మహేష్ జంగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెట్ట నాగేష్ జన్మదిన వేడుకలు

**● పార్టీ శ్రేణుల సంక్షేమంలో జన్మదిన వేడుకలు జరిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**షాద్ నగర్, మార్చ్16:** మనకు కావాల్సిన వారందరూ ఆత్మీయులు బంధువులు కార్యకర్తలు ప్రజలు ఎవరైనా సరే వారి పుట్టినరోజు పండుగ వేడుకలు అందరికీ ఆనందనీయం అంటున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. అదివారం టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెట్ట నగేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్వయంగా తెలియజేశారు. టిఆర్ఎస్ పార్టీకి యువకుల అండదండలు ఎంతో అవసరమని అంటూ జెట్ట నాగేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు

**● ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మధ్యాహ్నం భోజనం కార్మికుల వినతిపత్రం అందజేత ● శాసన మండలి లో ఈ అంశం గురించి ప్రస్తావించి, న్యాయం చేయాలని కోరిన మధ్యాహ్న భోజన కార్మికులు ● శాసనమండలిలో కార్మికుల సమస్యలను ప్రస్తావించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**షాద్ నగర్, మార్చ్16:** ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటినుండి ప్రజలందరిలో కలిసి ఉంటూ, ప్రజా సమస్యలే పరిష్కారమే తన ధ్యేయంగా శాసనమండలిలో అన్ని వర్గాల తరఫున తన గళం వినిపిస్తున్న నాయకుడు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి. అలాగే ఈరోజు కూడా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, కార్మికులకు రావాల్సిన గౌరవ వేతనం, విద్యార్థులు మెనూ కు సంబంధించి నెల నెల రావాల్సిన బిల్లులు పెండింగ్లో ఉండడంతో, చేసిన అప్పులు తీర్చలేక, మిత్తిలు కట్టలేక, ప్రభుత్వము నుండి గత ఎనిమిది నెలలుగా రావాల్సిన నిధులు రాకపోవడంతో, మధ్యాహ్న భోజన కార్మికుల తరఫున శాసనమండలిలో తన గళం వినిపించాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు సకాలంలో చెల్లించుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి ఒక వినతిపత్రం ఇచ్చారు. ఒకపక్క వంట సామాన్లు ధరలు విపరీతంగా పెరగడంతో పాటు, ప్రభుత్వం నుండి నెలనెలా రావాల్సిన నిధులు రాకపోవడంతో, అలాగే పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు పెంచకపోవడంతో, కార్మికుల జీతాలు కూడా సరిగ్గా సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని, పెండింగ్ జీతాల నిధుల మొత్తాన్ని వ్యక్తిగత ఖాతాల్లో వేయాలని, దీనికి సంబంధించి శాసన మండలి లో చర్చకు తీసుకురావాలని వారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి విన్నవించారు. ఒకవైపు తినే వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న, బడ్జెట్లో కేటాయించిన పాత మెనూ ప్రకారమే అదే చార్జీలకు పిల్లలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలంటే తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని వారు ఎమ్మెల్సీ ముందు వాపోయారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం 10,000 రూపాయలకు పెంచే విధంగా ప్రయత్నించాలని, 10,000 రూపాయల వేతనాన్ని వెంటనే అమలు చేసే విధంగా, బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి పెండింగ్ లో ఉన్న బకాయి నిధులు నిధులు చెల్లించే విధంగా, కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వం ద్వారా ఇచ్చే విధంగా శాసనమండలిలో తమ తరఫున బలమైన గళం వినిపించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి విన్నవించారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి, శాసనమండలిలో కచ్చితంగా కార్మికుల తరఫున తన గళం వినిపిస్తానని మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చారు.

## విజ్ఞాన భారతిలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**● పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్**



**పర్వతగిరి మార్చి 16:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని విజ్ఞాన భారతి విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 10వ, తరగతి చివర్లో జరిగే ఘట్టం పాఠశాలను వీడి పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి వారి జీవితంలో నుంచి లక్ష్యాలను సాధించాలని ఉద్దేశంతో మైలురాయిగా మొదటి మెట్టును ఎక్కుతున్నటువంటి విద్యార్థి విద్యార్థులకు చివరగా వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఒకవైపు బాధ తప్త హృదయాలతో 10, 12 సంవత్సరాల నుండి ఒకే స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థినీ , విద్యార్థులు మరోవైపు వేరే మెట్టు ఎక్కుతున్నా మనేటువంటి సంతోషంతో బయటికి వెళ్తున్నటువంటి సందర్భాన్ని మంచి అనుభవాలతో, కొన్ని చేదు అనుభవాలను కూడా పంచుకుంటూ బాధ తప్త హృదయాలతో ఈ యొక్క వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి విజ్ఞాన భారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క బౌధవ్యాన్ని మార్పు చేసేది ఒక రోజులో ఎక్కువ గంటలు పాఠశాలలోనే గడుపుతున్నటువంటి విద్యార్థి యొక్క భవితన్యాన్ని చివరిగా పదో తరగతి పరీక్షల ద్వారానే పాఠశాల విద్యా పూర్తవుతుందని ఆ పాఠశాల విద్యా అనేటువంటిది సంపూర్తిగా కొనసాగించేటువంటి క్రమంలో విద్యార్థిని విద్యార్థులను కోపం చేయడం, మందలించటం అనేకమైన అంశాలను విద్యార్థులు నోచుకునే విధంగా చేసినప్పటికీ మంచి చెప్పేటువంటి వాళ్ళు కోపంగా చూపిస్తారు. చెడు చెప్పేటటువంటి వాళ్ళు నవ్వుతూ చెపుతారు, కాబట్టి మంచి చెప్పేటువంటి నా బిడ్డలుగా ఆలోచించి వారిని పదవ తరగతిలో మంచి మార్కులతో కలిగేటట్లుగా చేయాలనేది నా ఉద్దేశం అని చెప్పి సభ ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు, అంజద్ పాష, అనిల్, నవీన్, అశోక్, సంపత్, సుధాకర్, సరిత,లావణ్య, లత, సుమలత, ముని ప్రశాంతి, రాజేశ్వరి, మిగతా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


## పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం..
## డ్రగ్స్ ఇచ్చి కామాంధులకు బేరం..



**వరంగల్:** వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది.హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్?లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది.అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్?కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు.నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్?గా తేలింది.
ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నవమి మహోత్సవాల వేళ అనూహ్య పరిణామం

**భద్రాద్రి, మార్చి 14:** ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో శ్రీరామనవమి మహోత్సవాల ప్రారంభాలవేళ ఆలయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అంకురార్పణ కార్యక్రమాన్ని ఆరు గంటల పాటు అర్చక బృందం నిన్న (గురువారం) నిలిపివేసింది. ఓ భక్తుడు అభిమానంతో అందించిన నగదును రామాలయం ఉప ప్రధాన అర్చకులు శ్రీనివాసరామానుజం స్వీకరించారు అన్న కారణంతో అతడిపై ఆలయ ఈవో రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యల్లో భాగంగా ఆ అర్చకుడిని పర్ణశాల ఆలయానికి బదిలీ చేశారు. ఈ విషయంపై అర్చకులంతా కలిసి ఈవోను కలిసి శ్రీనివాసరామానుజాన్ని మళ్లీ భద్రాచలానికి రప్పించాలని కోరారు. అయితే ఈవో నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో తాము అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించలేమంటూ అర్చకులు నిరసన తెలిపారు. ఈ విషయంలో అర్చకులు, ఈవో మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంకురార్పణ ఆరు గంటల పాటు నిలిచిపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఉపప్రధాన అర్చకుడిని ఈవో పిలిపించడంతో నవమి వేడుకలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.
అయితే.. భద్రాచలం రామాలయం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయంలో అపచారం చోటు చేసుకుందని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ఈవో రమాదేవికి, వైదిక సిబ్బందికి ఉన్న విబేధాలు పెద్ద రగడకు దారి తీశాయి. భద్రాచలంలో ప్రతీ శ్రీరామనవమికి రాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రాముల వారి కళ్యాణం అంటేనే లోక కళ్యాణంగా భద్రాచలంలో ఎంతో ప్రత్యేకత ఉంటుంది. ఏప్రిల్ 6న జరుగనున్న సీతారాముల కళ్యాణానికి సంబంధించి నిన్న (మార్చి 12) అంకురార్పణ కార్యక్రమం జరగాల్సి ఉంది.



అంకురార్పణ కార్యక్రమానికి సంబంధించి ఆలయ వైదిక సిబ్బంది శాస్త్ర ప్రకారం చూస్తే ఒక ఏడాది కాలంగా జరగాల్సి ఉత్సవాలన్నింటికీ సంబంధించి ఆచార్య, బ్రహ్మ, రుత్వికగా ఒక కమిటీని నియమిస్తారు. అంకురార్పణ కార్యక్రమంలో బ్రహ్మ స్థానంలో కూర్చోవాల్సిన అర్చకుడిని వేరే ఆలయానికి బదిలీ చేయడం, అర్చకుడిని అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొనకుండా ఈవో అడ్డుకోవడంతో అర్చకులంతా నిరసనకు దిగారు.బ్రహ్మస్థానంలో ఉన్న అర్చకుడు లేకుండా అపచారం చేయమని, రామాలయంలో ఇలాంటి సంఘటన జరగలేదని అర్చకులంతా కూడా మూడున్నర గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు.

## విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..



**హైదరాబాద్, మార్చి 14:** ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఈరోజు (శుక్రవారం) ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు.అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ.

# వివేకా కేసు సాక్షుల మరణాలు..
# దస్తగిరి భద్రతే ఇప్పుడు అసలు టాస్క్

**ఆంధ్రప్రదేశ్ :**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ వివేకా హత్య కేసు ఆరు సంవత్సరాల తర్వాత కూడా ప్రధానాంశంగా నిలుస్తోంది. ముఖ్యంగా ఈ కేసుతో సంబంధం ఉన్న పలువురు వ్యక్తులు వరుసగా మిస్టీరియస్‌గా మరణించడం గందరగోళం రేపుతోంది. ఈ కేసుతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న వారు ఇప్పటివరకు మరణించిన వారిలో ఉన్నారు.కీలక సాక్షి కె. శ్రీనివాస రెడ్డి (02.09.2019) మరణించారు. గంగాధర్ రెడ్డి అనుమానాస్పద పరిస్థితుల్లో (09.06.2022) మరణించారు.భారతీ రెడ్డి (ఫిర్యాదు చేసిన వ్యక్తి) తండ్రి డాక్టర్ ఈ.సి. గంగిరెడ్డి అనుమానాస్పదంగా మరణించారు.ఫిర్యాదుల నమోదులో సహకరించినట్లు భావిస్తున్న జగన్ రెడ్డి తమ్ముడు వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా యువవయసులోనే అనుమానాస్పదంగా మరణించారు.గత వారంలోనే వివేకా ఇంటి వాచ్‌మన్ రంగన్న మరణించాడు.ఈ నేపథ్యంలో ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరికి భద్రతను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసు శాఖ నిర్ణయించాయి. వివేకా కేసులో గతంలో డ్రైవర్‌గా పని చేసిన దస్తగిరి, అరెస్టయ్యాక అప్రూవర్‌గా మారాడు. ప్రస్తుతం అతడికి 1o1 భద్రత మాత్రమే ఉండగా, తాజాగా చోటుచేసుకుంటున్న అనుమానాస్పద మరణాల దృష్ట్యా పోలీస్ శాఖ అతనికి 2o2 భద్రత కల్పించాలని నిర్ణయించింది. దీంతో అతడికి వెంటనే



పెంచిన భద్రత అమల్లోకి తెచ్చారు.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో వివేకానంద రెడ్డి అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆదిలో గుండెపోటు కారణంగా మరణించారని భావించినప్పటికీ, శరీరంపై గాయాలున్నట్లు గుర్తించడంతో హత్య అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో, ప్రధాన సాక్షులు మరియు సంబంధిత వ్యక్తులు అనుమానాస్పద రీతిలో మరణించడం కేసును మరింత సంక్లిష్టం చేసింది. తాజాగా, వివేకానంద రెడ్డి నివాసంలో వాచ్‌మన్‌గా పనిచేసిన రంగన్న అనారోగ్యంతో మరణించారు. రంగన్న మరణంపై ఆయన కుమారుడు కాంతారావు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేసులో అప్రూవర్‌గా మారిన వివేకా కారు డ్రైవర్ దస్తగిరి తన ప్రాణాలకు ముప్పు ఉందని భావిస్తూ, భద్రత పెంపును కోరారు. దస్తగిరి విజ్ఞప్తిని పరిశీలించిన కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ప్రస్తుతం ఉన్న 1o1 సెక్యూరిటీని 2o2గా పెంచారు.కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వ్యక్తులు దస్తగిరిని సాక్షిగా పరిగణించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సీబీఐ, దస్తగిరికి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను ఫిబ్రవరి 27కు వాయిదా వేసింది. ఈ పరిణామాలు కేసు దర్యాప్తును మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ప్రధాన సాక్షుల మరణాలు, అప్రూవర్ భద్రతపై ఆందోళనలు, న్యాయపరమైన సవాళ్లు కేసు పరిణామాలను ప్రభావితం చేస్తున్నాయి.సాక్షుల మరణాలు, దస్తగిరి భద్రత పెంపు వంటి పరిణామాలు, వివేకానంద రెడ్డి మలుపుగా నిలిచాయి.

## కల్యాణ మహోత్సవంలో లోకేష్ దంపతులు...

**మంగళగిరి :**మంగళగిరి ప్రజలతో నారా లోకేష్ ఫ్యామిలీ మమేకమై, ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్న సంగతి తెలిసిందే! ఈ సమయంలో... మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి 12 గంటలకు నిర్వహించిన కల్యాణ మహోత్సవాల్లో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి పాల్గొన్నారు.అవును... మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణ మహోత్సవాల్లో నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రభుత్వం తరుపున లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం.. వేద మంత్రోఛ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి, అనుగ్రహం పొందారు.ఈ సందర్భంగా వేదపండితులు.. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకు ముందు.. స్వామివారి దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమయంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న లోకేష్ దంపతులకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోలను షేర్ చేస్తూ.. నారా బ్రాహ్మణి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా... మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిన్న రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చిందని.. మా దంపతులిద్దరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి అనుగ్రహం కోరామని.. వేదపండితులకు నమస్కరించి ఆశీర్వచనాలు అందుకున్నామని బ్రాహ్మణి వెల్లడించారు.



## హెూలీ రంగులు చల్లొద్దన్నాడు...
## ఘోరానికి తెగబడ్డారు!

**రాజస్థాన్ : దౌసా జిల్లా :**హెూలీ పండుగ వేళ ఓ ఘోరమైన విషయం తెరపైకి వచ్చింది. హెూలీ రంగులు తనపై చల్లొద్దు అని వారించినందుకు ఓ వ్యక్తిపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ సమయంలో అతడిని తీవ్రంగా కొట్టి, గొంతు కోసి చంపేశారు. దీంతో... విషయం తెలుసుకున్న బాధితుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో.. రంగంలోకి దిగిన పోలీసులు ఆ ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు!
అవును... రాజస్థాన్ లోని దౌసా జిల్లాలో హెూలీకి ముందు ముగ్గురు వ్యక్తులు తనపై రంగులు పూసే ప్రయత్నం చేస్తుండగా.. హన్సరాజ్ (25) అనే వ్యక్తి నిరాకరించాడు. దీంతో... ఆగ్రహించిన ముగ్గురు వ్యక్తులు హన్సరాజ్ పై ఘోరంగా దాడి చేశారు.. అక్కడికీ వారి ఆగ్రహం, మూర?త్వం చల్లారలేదో ఏమో కానీ.. అనంతరం అతడి గొంతు కోసి చంపినట్లు పోలీసులు తెలిపారు.రాల్వాస్ గ్రామంలోని కలురాం, బబ్లు, అశోక్ అనే ముగ్గురు వ్యక్తులు స్థానిక



లైబ్రరీకి వెళ్లారు. అక్కడ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న హన్సరాజ్ పై రంగు పూసేందుకు ప్రయత్నించినప్పుడు అతడు అడ్డు చెప్పడంతో ఈ ఘటన జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్ దినేష్ అగర్వాల్ ఈ హత్య జరిగిన వివరాలు వెల్లడించారు.ఈ సమయంలో హన్సరాజ్ ని ముగురు వ్యక్తులు కాళ్లతో తన్నుతూ, బెల్టులతో కొట్టారని.. ఆ సమయంలో వారిలో ఒకరు గొంతు కోసి చంపారని తెలిపారు. ఈ సమయంలో ఆగ్రహంతో ఉన్న హన్సరాజ్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు.. అతడి మృతదేహంతో నిరసన తెలిపారు. గురువారం తెల్లవారుజామున 1 గంట వరకూ నేషనల్ హైవేని దిగ్బంధించారు.ఈ సందర్భంగా... హన్సరాజ్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో... వారికి పోలీసులు హామీ ఇచ్చి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది!

## నోరూరిస్తున్న గోల్డ్ కజ్జికాయలు...
## ధర కేజీ రూ.50వేలు మాత్రమే!




**ఉత్తరప్రదేశ్ :**కజ్జికాయల గురించి చాలా మందికి తెలిసిందే. ఆ స్వీట్లలో ఉండే రుచికి చాలా మంది ఫిదా అయిపోతుంటారు. ఇక ప్రస్తుతం దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్ని అంటుతున్న వేళ ఈ స్వీట్లకు ఫుల్ డిమాండ్. అయితే... ఇప్పటివరకూ చాలా మందికి తెలిసిన కజ్జికాయలు వేరు.. ఇప్పుడు మనం చెప్పుకోబోయే కజ్జికాయలు వేరు. ఇవి బంగారంతో చేసినవి!అవును... హెూలీ సంబరాల వేల రకరకాల స్వీట్లు మార్కెట్ లో దర్శనమిస్తుంటాయి. ఫ్రెష్ గా పాకం కారుతూ కనిపించే స్వీట్లు చూసి.. వాటి ప్రియులు లొట్టలేస్తుంటారు! ఈ సమయంలో తాజాగా ఉత్తరప్రదేశ్ లోని ఓ షాపులో స్పెషల్ కజ్జికాయలు దర్శనమిచ్చాయి. అయితే.. వాటి ధర మాత్రం షాకిస్తుంది! ఎందుకంటే... కేజీ కజ్జికాయలు రూ.50 వేలు!హెూలీ సంబరాలు అంబరాన్నంటుతోన్న వేళ.. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని గోండాలో ఓ స్వీట్ షాపు వ్యాపారి బంగారు కజ్జికాయలు తయారు చేసి అమ్మకానికి పెట్టారు. వీటిని 24 క్యారెట్ పుత్తడితో చేసినట్లు తెలిపారు. వీటి ధర కేజీ రూ.50 వేలు అని.. ఒక్క స్వీటు చాలు అనుకుంటే రూ.1300 అని బోర్డు పెట్టాడు.ఈ స్పెషల్ కజ్జికాయలపై 24 క్యారెట్ గోల్డ్ పూత పూసినట్లు స్వీట్ షాప్ యజమాని చెబుతున్నాడు. ఇదే సమయంలో వీటిలో ప్రత్యేకమైన డ్రైఫ్రూట్స్ ని నింపినట్లు చెబుతున్నారు. దీంతో... ప్రస్తుతం ఈ కజ్జికాయలకు సంబంధించిన ఫోటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.బరువులో రికార్డ్ సృష్టించిన కజ్జికాయ!:
మరోపక్క.. లక్నో లోని మరో స్వీట్ షాపులోని కజ్జికాయ సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఇందులో భాగంగా... దేశంలోనే అతిపెద్ద కజ్జికాయను తయారు చేసింది. దీని బరువు అక్షరాలా ఆరు కేజీలు కాగా.. సుమారు 25 అంగుళాల పొడవు కలిగి ఉంది. ఇది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించ ుకుంది.తాజాగా ఈ విషయాలపై వెల్లడించారు.

# ఐపీఎల్ కోసం హెయిర్ స్టైల్ మార్చిన కోహ్లి..



మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది. ఐపీఎల్ కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఆటగాళ్లంతా మునుపటి కంటే మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నారు. ఆర్‌సీబీ ఆటగాడు కోహ్లి ఆటతో పాటు వ్యక్తిగత లుక్‌పై కూడా దృష్టి సారించారు. అందుకే.. తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చారు. కొత్త హెయిర్ కట్ చేయించుకున్నారు. ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ హలిమ్ హకిమ్ కోహ్లికి హెయిర్ కట్ చేశారు. ఈ హెయిర్ కట్‌లో కోహ్లి చాలా హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను హలిమ్ హకిమ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు.ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారాయి. కోహ్లి కొత్త లుక్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. కింగ్ కోహ్లి అంటూ కామెంట్లు పెడుతున్నారు.వివాదంలో కోహ్లిఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ సందర్భంగా 14 ఏళ్ల బాలిక ప్రియాంశి చనిపోయింది. కుటుంబంతో కలిసి మ్యాచ్ చూస్తున్న బాలిక గుండె పోటుకు గురై ఇంట్లోనే కన్నుమూసింది. కోహ్లి అవుట్ కావడం వల్లే ప్రియాంశి చనిపోయిందని కొన్ని మీడియా సంస్థలు రాసుకొచ్చాయి. కోహ్లి అవుట్ అవ్వడం వల్ల మనస్తాపానికి గురైన బాలిక గుండెపోటుకు గురై చనిపోయిందని రాశాయి. ఈ న్యూస్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే మీడియాలో వస్తున్న వార్తలపై ప్రియాంశి తండ్రి అజయ్ స్పందించాడు. ' ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తుండగా నా కూతురు ఆస్వాధిస్తూ ఆటను చూసింది. ఇండియా బ్యాటింగ్ చేయడం మొదలుపెట్టిన కొద్ది సేపటికే తను కుప్పకూలిపోయింది. అప్పుడు నేను ఇంట్లో లేను.విషయం తెలియగానే ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చాను. పాపను ఆస్పత్రికి తీసుకెళ్లాను.
అప్పటికే తను చనిపోయిందని డాక్టర్లు చెప్పారు. నా కుమార్తె గుండెపోటుకు గురై చనిపోయింది. అది విరాట్ కోహ్లి వల్ల మాత్రం కాదు. ఆయన వికెట్ పడటం వల్ల కాదు. నా కూతురు చనిపోయినపుడు కోహ్లి బ్యాటింగ్‌కు కూడా రాలేదు. నేను ఇంట్లో లేనపుడు ఈ సంఘటన జరిగింది. అదంతా యాధృచ్ఛికంగా జరిగింది' అని స్పష్టం చేశాడు. ఇక, సోషల్ మీడియాలో మాత్రం నెటిజన్లు రెండుగా చీలి దీనిపై గొడవపడుతున్నారు. ప్రియాంశి మరణానికి కోహ్లి బాధ్యత వహించాలని కొంతమంది డిమాండ్ చేస్తున్నారు. మరికొంతమంది మాత్రం దీన్ని ఖండిస్తున్నారు. సంబంధం లేని విషయంలోకి కోహ్లిని ఎందుకు లాగుతున్నారంటూ మండిపడుతున్నారు. ఈ గొడవలు ప్రియాంశి మరణంతో బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత బాధపెడుతున్నాయి.

# ఢిల్లీ.. కాచుకో అదిరే ఆటతో ముంబై ఇండియన్స్ మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది





ముంబై: అదిరే ఆటతో ముంబై ఇండియన్స్ మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ప్రవేశించింది. గురువారం గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన ఎలిమినేటర్‌లో విజృంభించిన హర్మన్ సేన 47 పరుగుల తేడాతో ఘనవిజయం అందుకుంది. దీంతో శనివారం జరిగే ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 4 వికెట్లకు 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. నాట్ సివర్ బ్రంట్ (41 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77), హేలీ మాథ్యూస్ (50 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77), కెప్టెన్ హర్మన్ (12 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 36) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. గిబ్సన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 19.2 ఓవర్లలో 166 పరుగులకు కుప్పకూలింది. గిబ్సన్ (34), లిచ్‌ఫీల్డ్ (31), భారతి (30) మాత్రమే రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ మాథ్యూసకు మూడు, అమెలియాకు రెండు వికెట్లు దక్కాయి.నిలకడలేమితో..: భారీ ఛేదనలో గుజరాత్ పూర్తిగా తేలిపోయింది. ముంబై బౌలర్ల జోరుకు ఓపెనర్ బెత్ మూనీ (6), హర్లీన్ (8), కెప్టెన్ గార్డ్‌నర్ (8) తొలి ఆరు ఓవర్లలోనే పెవిలియన్‌కు చేరడం ప్రభావం చూపింది. అయితే మరో ఓపెనర్ గిబ్సన్‌తో పాటు మిడిలార్డర్‌లో భారతి ఫుల్మలి, లిచ్‌ఫీల్డ్ వేగంగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ సరైన సమయంలో వీరిని పెవిలియన్‌కు చేర్చడంలో ముంబై సఫలమైంది. 15వ ఓవర్‌లో సిమ్రన్ 4,4,6.. తర్వాతి ఓవర్‌లో ఫుల్మలి 4,4తో గుజరాత్ 8 బంతుల్లోనే 27 పరుగులు సాధించి కాస్త ఉత్కంఠ పెంచింది. కానీ ఫుల్మలిని మాథ్యూస్ అవుట్ చేయడంతో ఇక జెయింట్స్ కోలుకోలేదు.బాదుడే బాదుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగింది. ఆరంభంలో ఓపెనర్ మాథ్యూస-నాట్ సివర్ జోడీ.. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫినిషింగ్‌కు స్కోరు అవలీలగా 200 దాటేసింది. ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా ఈత్రయం క్రీజులో కదం తొక్కడంతో జెయింట్స్ బౌలర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దీనికితోడు ప్రత్యర్థి ఫీల్డింగ్ వైఫల్యం కూడా ముంబైకి జత కలిసింది. ఓపెనర్ యాస్తిక (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగింది. ఇక ఐదు పరుగుల దగ్గర జీవనదానం లభించిన మాథ్యూస్ 8వ ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో బ్యాట్‌కు పనిజెప్పింది. 36 బంతుల్లోనే తను ఫిఫ్టీ పూర్తి చేయగా, సివర్ రెండు వరుస సిక్సర్లతో 29 బంతుల్లోనే ఈ ఫీట్ అందుకుంది. అలాగే 57 పరుగుల వద్ద మాథ్యూస్ రెండో క్యాచ్‌ను కూడా వదిలేశారు. ఈ చాన్స్‌తో తను 16వ ఓవర్‌లో వరుసగా 6,6,4తో 19 రన్స్ రాబట్టింది. తర్వాతి ఓవర్‌లోనే మాథ్యూసను కశ్వీ అవుట్ చేయగా, అప్పటికే రెండో వికెట్‌కు 71 బంతుల్లోనే 133 పరుగుల భాగస్వామ్యం జత చేరడం విశేషం. మరో ఎండ్‌లో హర్మన్ వచ్చీ రాగానే విరుచుకుపడింది. తనూజ ఓవర్‌లో 6,4,4,6తో ఏకంగా 22 రన్స్ సాధించింది. సివర్ 19వ ఓవర్‌లో వెనుదిరగ్గా, ఆఖరి ఓవర్‌లో హర్మన్ మరో రెండు సిక్సర్లతో 15 రన్స్ అందించి రనౌటైంది.
ముంబై ఇండి యన్స్: 20 ఓవర్లలో 213/4. (సివర్ 77, హేలీ మాథ్యూస్ 77, హర్మన్‌ప్రీత్ 36బీ గిబ్సన్ 2/40) గుజరాత్ జెయింట్స్: 19.2 ఓవర్లలో 166 ఆలౌట్ (గిబ్సన్ 34, లిచ్‌ఫీల్డ్ 31, భారతి 30బీ మాథ్యూస్ 3/31, అమెలియా 2/28)

# వావ్.. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ ఇతడా..




ఇంటర్నెట్ డెస్క్: త్వరలో ఐపీఎల్ మెగా వేలం జరుగనున్న నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టుకు సారథిగా ఛాంపియన్స్ ట్రోఫీ హీరో అక్షర్ పటేల్‌ను ఎంపి చేసింది. వచ్చే మెగా ఆక్షన్‌లో అతడిని రిటెయిన్ చేసుకునేందుకు సిద్ధమైంది 2019 నుంచి అక్షర్ పటేల్ డీసీ జట్టుతో కొనసాగుతున్నాడు. నాయకత్వంలో పెద్దగా అనుభవం లేకపోయినప్పటికీ జనవరిలో అతడిని వైస్ కెప్టెన్సీకి ఎంపిక చేసింది.గుజరాత్‌కు చెందిన అక్షర్మ్రాడు ఫార్మాట్లలో 23 మ్యాచుల వరకూ ఆడాడు. ఇటీవల సయ్యర్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలో కూడా పాల్గొన్నాడు. గతేడాది ఓ మ్యాచ్‌లో డీసీకి సారథిగా వ్యవహరించాడవు. అయితే, డీసీ కచ్చితంగా గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. దీంతో, ప్లేఆఫ్స్‌ను చేరలేకపోయింది.నేటి నుంచి వైజాగ్ ఐపీఎల్ టిక్కెట్ల విక్రయంపంత్ నిష్క్రమణ తరువాత మరో సారథి కోసం డీసీ ప్రయత్నాలు ప్రారంభించింది. కేఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ పదవి ఇవ్వచ్చన్న అంచనాతో అతడికి డీసీ రూ.14 కోట్లకు సొంతం చేసుకున్నా చివరకు అక్షర్ పటేల్ వైపు మొగ్గు చూపింది. జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన అతడికే సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఆరు సీజన్లలో ఇప్పటివరకూ అక్షర్ పటేల్ 82 గేమ్స్ ఆడాడు. గతేడాది అతడు మొత్తం 235 రన్స్ స్కోర్ చేశాడు. సగటు స్కోరు 30 కాగా, 7.65 ఎకానమీ రేటుతో మొత్తం 11 వికెట్లు తీశాడు.భారత్.. ఒకేరోజు మూడు ఫార్మాట్లలో ఆడగలదుఇక తాజాగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా అక్షర్ కీలక పాత్ర పోషించాడు. 4.35 ఎకానమి రేటుతో ఐదు వికెట్లు కొల్లగొట్టిన అక్షర్ నెం.5లో బ్యాటింగ్‌కు దిగి కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ ఆరంభం నుంచీ బరిలో ఉన్నప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటివరకూ ఒక్కసారి కూడా ఐపీఎల్ ట్రోఫీ చేజిక్కించుకోలేదు. గత సీజన్‌లో 6వ స్థానంలో నిలిచింది. ఇక ఈ ఏడాది లక్షర్ పటేల్.. హెడ్ కోచ్ హేమంగ్ బదానీ, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ వేణుగోపాల్ రావు, అసిస్టెంట్ కోచ్ మ్యాథ్యూ మాట్‌తో కలిసి పనిచేయనున్నాడు.

# ఐపీఎల్ చరిత్రలో క్యాచ్‌ల రారాజులు వీరే.. టాప్-15 ఫీల్డర్ల జాబితా ఇదే!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2008 నుంచి క్రికెట్ ప్రతిభకు వేదికగా మారింది. బ్యాటర్లు, బౌలర్లు మెరుపులు మెరిపిస్తుంటారు. కానీ మ్యాచ్ గమనాన్ని మార్చే ఫీల్డర్ల చురుకుదనం, వేగానికీ తక్కువేమీ కాదు.కొందరు అద్భుతమైన బౌండరీ వద్ద ఫీల్డింగ్‌తో, ఇంకొందరు మ్యాచ్‌ను మలుపు తిప్పే క్యాచ్‌లతో ఐపీఎల్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్-15 ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.ఫీల్డింగ్‌ను చాలామంది తక్కువ అంచనా వేస్తారు. కానీ ఐపీఎల్‌లో అది అత్యంత కీలకం. చాలా మంది ఆటగాళ్లు ఏళ్ల తరబడి అత్యుత్తమ ఫీల్డింగ్ ప్రమాణాలు నెలకొల్పారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) స్టార్ విరాట్ కోహ్లి 252 మ్యాచ్‌ల్లో 114 క్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నాడు. అతని వేగవంతమైన రిఫ్లెక్స్‌లు, మైదానంలో నిలకడ అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయి. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దిగ్గజం సురేష్ రైనా పటిష్టమైన చేతులతో 109 క్యాచ్‌లు పట్టి రెండో స్థానంలో నిలిచాడు. రైనా 2021లో క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.ముంబై ఇండియన్స్ (ఎంఐ) విధ్వంసకర ఆటగాడు కీరోన్ పొలార్డ్ బౌండరీ లైన్ దగ్గర మ్యాచ్ విన్నర్‌గా నిలిచేవాడు. 189 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 103 క్యాచ్‌లు అందుకున్నాడు. రవీంద్ర జడేజా కూడా సరిగ్గా అంతే క్యాచ్‌లు పట్టాడు. ఈ ఆల్‌రౌండర్ మెరుపు వేగంతో మ్యాచ్‌లను తనవైపు తిప్పుకోగలడు. ఇక రోహిత్ శర్మ నాయకుడిగానే కాకుండా, నమ్మదగిన స్లిప్ ఫీల్డర్‌గానూ పేరు తెచ్చుకున్నాడు. 257 మ్యాచ్‌ల్లో 101 క్యాచ్‌లు ఖాతాలో వేసుకున్నాడు.శిఖర్ ధావన్ బ్యాటింగ్‌తోనే కాదు, ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతున్నాడు. అతడు 99 క్యాచ్‌లు అందుకున్నాడు. ఏబీ డివిలియర్స్ ఐపీఎల్‌లో అత్యంత చురుకైన ఫీల్డర్లలో ఒకడు. ప్రతి ఇన్నింగ్స్‌కు 0.692 సగటుతో 90 క్యాచ్‌లు పట్టాడు. దూకుడు బ్యాటర్లుగా పేరున్న డేవిడ్ వార్నర్, మనీష్ పాండే ఫీల్డింగ్‌లోనూ తమ సత్తా చాటుతున్నారు. వార్నర్ 86 క్యాచ్‌లు, పాండే 83 క్యాచ్‌లు అందుకున్నారు. ఫాఫ్ డు ప్లెసిస్ ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తాడు. 145 మ్యాచ్‌ల్లో 81 క్యాచ్‌లు అందుకున్నాడు. తన అథ్లెటిసిజంతో అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఈ ఆటగాళ్లు ఐపీఎల్ ఫీల్డింగ్‌లో సరికొత్త బెంచ్‌మార్క్ సెట్ చేశారు. భారీ షాట్లు కొట్టినంత మాత్రాన సరిపోదు, క్యాచ్‌లు పట్టడం కూడా మ్యాచ్‌లో కీలక మలుపు తిప్పుతుందని నిరూపించారు. 2025 సీజన్ దగ్గరపడుతుండటంతో, ఈ రికార్డులను బ్రేక్ చేసేందుకు కొత్త ఆటగాళ్లు వస్తారేమో చూడాలి.

# లక్ష్య సేన్ సంచలనం



**బర్మింగ్‌హామ్:** డిఫెండింగ్ చాంపియన్ జొనాథన్ క్రిస్టీకి షాకిచ్చిన భారత ఏస్ షట్లర్ లక్ష్య సేన్, గాయత్రి జోడీ ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లగా.. ఏడో సీడ్ సాత్విక్ సాయిరాజ్ జంట నిష్క్రమించింది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో లక్ష్యసేన్ 21-13, 21-10తో వరల్డ్ నెం:2 జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై వరుస గేముల్లో సునాయాసంగా నెగ్గాడు. క్వార్టర్స్‌లో లి షి ఫెంగ్ (చైనా)తో సేన్ తలపడనున్నాడు. తొలి గేమ్ ఆరంభం నుంచే సేన్ ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాడు. 4-0తో ముందంజ వేసిన భారత షట్లర్ చివరి వరకు అదే జోరుతో గేమ్‌ను దక్కించుకొన్నాడు. ఇక, రెండో గేమ్ ఆరంభంలో నువ్వానేనా అన్నట్టుగా సాగినా.. ఒక్కసారిగా పుంజుకొన్న సేన్ పదునైన స్మాష్‌లతో మ్యాచ్‌ను ముగించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోడ్ 16-21, 13-21తో అకానె యమ గూచి (జపాన్) చేతిలో ఓడింది.డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చైనా జంట జి హెూ నన్-జంగ్ వి హన్‌తో మ్యాచ్‌లో 16-21, 2-2తో వెనుకంజలో ఉన్న సమయంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి ద్వయం వైదొలిగింది. చిరాగ్ షెట్టికి వెన్నునొప్పి తిరగబెట్టడంతో మధ్యలోనే భారత జంట రిటైరైంది. ట్రీసా జాలీ-గాయత్రి జోడీ 15-21, 21-18, 21-18తో కొరియాకు చెందిన కిమ్ హై జియాంగ్-కాంగ్ హి యంగ్‌పై గెలిచింది. మిక్స్‌డ్‌లో రోహన్ కపూర్-రుత్విక శివాని ద్వయం 10-21, 12-21తో చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జి-వి య జిన్ చేతిలో పరాజయం పాలైంది.

# హల్దిరామ్స్‌లో టెమాసెక్‌కు 10% వాటా


**న్యూఢిల్లీ:** దేశంలో అతిపెద్ద ప్యాక్డ్ స్నాక్ అండ్ స్వీట్స్ కంపెనీ, రెస్టారెంట్ల ఆపరేటర్ హల్దిరామ్ స్నాక్స్ ఫుడ్‌లో 10 శాతం వాటాను సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడి సంస్థ టెమాసెక్ కొనుగోలు చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించి ఇరువర్గాల మధ్య విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం ఈ నెల 11న (మంగళవారం) కుదిరినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగం గా హల్దిరామ్ స్నాక్ ఫుడ్ మార్కెట్ విలువను 1,000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.85,000 కోట్లు)గా లెక్కగట్టినట్లు సమాచారం. అంటే, సంస్థలో 10 శాతం వాటా కోసం టెమాసెక్ 100 కోట్ల డాలర్లు (రూ.8,500 కోట్లు) చెల్లించనుంది. దేశీయ ప్యాక్డ్ ఫుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకిదే అతిపెద్ద వాటా కొనుగోలు ఒప్పందం. అంతేకాదు, హల్దిరామ్ ప్రమోటర్లైన అగర్వాల్ కుటుంబం ప్రస్తుతం సంస్థలో 100 శాతం వాటా కలిగి ఉంది. అగర్వాల్ కుటుంబం వాటా విక్రయించడం ఇదే తొలిసారి.




వ్యాపార విస్తరణకు నిధులు సమీకరించేందుకు సంస్థలో వాటా విక్రయించాలని అగర్వాల్ ఫ్యామిలీ గత కొన్ని నెలలుగా బ్లాక్‌స్టోన్, ఆల్ఫావేవ్, బెయిన్ క్యాపిటల్ సహా పలు ఇన్వెస్టర్లతో సంప్రదింపులు సాగించింది. గతంలో మెజారిటీ వాటా విక్రయం కోసం ప్రయత్నించినప్పటికీ మైనారిటీ వాటా ఉపసంహరణతో సరిపెట్టుకుంది.మరో 5 శాతం వాటా విక్రయం!?అగర్వాల్ కుటుంబం కంపెనీలో మరో 5 శాతం వాటాను విక్రయించే యోచనలో ఉన్నదని, ఇందుకోసం ఇతర ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం బ్లాక్‌స్టోన్‌తో పాటు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అంతేకాదు, నిధుల సమీకరణ కోసం హల్దిరామ్ వచ్చే ఏడాది ఐపీఓకు సైతం వచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.1937లో ప్రారంభం: హల్దిరామ్స్ 1937లో రాజస్థాన్‌లోని బికనేర్‌లో కేవలం మిఠాయిలు, చిరుతిళ్ల విక్రయ కొట్టుగా ప్రారంభమైంది. గంగ బిషన్ అగర్వాల్ దీన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి సంస్థగా అవతరించింది. హల్దిరామ్స్ ఉత్పత్తులను ప్రస్తుతం భారత్‌లోనే కాదు, 80కి పైగా దేశాల్లో విక్రయిస్తున్నారు. 2023-24లో కంపెనీ రూ.12,500 కోట్లకు పైగా ఆదాయం నమోదు చేసింది.

# సెన్సెక్స్ ఐదో రోజూ డౌన్

**ముంబై:** స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగాయి. రియల్టీ, ఐటీ, ఆటో రంగ షేర్లలో అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. గురువారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ మరో 200.85 పాయింట్లు కోల్పోయి 73,828.91 వద్దకు జారుకుంది. సూచీ నష్టపోవడం వరుసగా ఇది ఐదో రోజు. నిఫ్టీ విషయానికొస్తే, 73.30 పాయింట్లు క్షీణించి 22,397.20 వద్ద క్లోజైంది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 8 రాణించగా.. 22 నష్టపోయాయి. జొమాటో షేరు 1.97 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఇండ్‌సఇండ్ బ్యాంక్ 1.95 శాతం వరకు తగ్గాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అర శాతానికి పైగా పెరిగాయు. 'ఎల్‌జీ రూ.15,000 కోట్ల ఐపీఓకు సెబీ ఆమోదం: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జీకి భారత అనుబంధ విభాగమైన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనకు సెబీ ఆమో దం తెలిపింది. ఐపీఓ ద్వారా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియాలో 15 శాతం వాటాకు సమానమైన 10.18 కోట్ల షేర్లను మాతృసంస్థ విక్రయించనుంది. తద్వారా రూ.15,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది.యూపీఎసఐ పరిధి పెంపుసెబీ జిక్యాపిటల్ మార్కెట్ నియంత్రణాధికార సంస్థ సెబీ.. షేర్ల ధరలను ప్రభావితం చేయగలిగే అప్రకటిత సమాచారం (యూపీఎసఐ) పరిధిని మరింత విస్తరించింది. ఇందుకు సంబంధించి ఈ నెల 11న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. ఏదైనా ప్రతిపాదిత నిధుల సమీకరణ కార్యకలాపాలు, ఈఎసజీ రేటింగ్ మినహా ఇతర క్రెడిట్ రేటింగ్ సవరణ, యాజమాన్యం లేదా కంపెనీ నియంత్రణను ప్రభావితం చేసే ఒప్పందాలు, కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలో పరిష్కార ప్రణాళికకు ఆమోదం, వన్‌టైం బ్యాంక్ సెటిల్‌మెంట్, రుణాల పునర్వ్యవస్థీకరణ, బ్యాంక్‌లు లేదా ఆర్థిక సంస్థల నుంచి రుణాల సేకరణ సమాచారం కూడా యూపీఎసఐ పరిధిలోకి వస్తాయి. కాబట్టి, కంపెనీలు ఈ సమాచారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెంటనే వెల్లడించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు జూన్ 10 నుంచి అమలులోకి వస్తాయని సెబీ స్పష్టం చేసింది.నేడు మార్కెట్లకు సెలవు



హెూలీ పండగ సందర్భంగా శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలకు సెలవు. సోమవారం మార్కెట్లు యధావిధిగా పనిచేస్తాయి.

# రూ.90 వేలు మార్కు తాకిన పుత్తడి ధర.. రూ.లక్ష దాటిన వెండి

మార్కెట్ అంచనాలకు దగ్గట్టుగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపుతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. కొద్ది రోజులుగా నెమ్మదించిన పసిడి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం ధర తొలిసారిగా రూ.90 వేల మార్కును తాకాయి. కిలో వెండి ధర కూడా. రూ. లక్ష మార్కును చేరుకుంది. దీంతో, బంగారం ఈమారు లక్ష దాటుతుందా అన్న అంచనాలు ఊపందుకున్నాయి.ట్రంప్ మొదలెట్టిన వాణిజ్య యుద్ధంపై మార్కెట్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఈ సారి అమెరికాలో మాంద్యం తప్పదన్న అంచనా జనాలను సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారం వైపు మళ్లేలా చేస్తోంది. దీంతో, పుత్తడి ధరలకు రెక్కలొచ్చాయి. అంతర్జాతీయంగా కూడా పెరుగుతున్నాయి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# క్షమించండి.. తెలియక ప్రమోట్ చేశాను..






ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ హాట్ టాపిక్ గా మారింది. కొంత మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అమాయక యువకులను టార్గెట్ గా చేసుకుని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు అప్రమత్తమవుతున్నారు. తాజాగా శుక్రవారం నాడు నటి సురేఖ వాటి, ఆమె కూతురు సుప్రీత ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించారు.

వారందరికీ రంగు పడుద్ది.. హెూలీ వేళ ఐపీఎస్ సజ్జనార్ మాస్ వార్నింగ్‌కొంత మంది తెలిసో తెలియకో బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేశారని.. అందులో తాను కూడా ఉన్నట్లు సుప్రీత ఇన్‌స్టా వీడియోలో తెలిపారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ను ప్రస్తుతం ఆపేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సుప్రీత రియలైజ్ అయ్యి సారీ చెప్పారు. ఎవరూ కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల చూసి ప్రభావితం కావద్దని.. ఈజీ మనీకి అలవాటు పడొద్దని సుప్రీత సూచించారు. తమ ఫోన్లలో బెట్టింగ్ యాప్స్ ఏమైనా ఉంటే వెంటనే డిలీట్ చేయాలని ఆమె కోరారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసే వారిని ఫాలో కావద్దని.. ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.నటి సురేఖ వాణి కూడా బెట్టింగ్ యాప్స్ కు వ్యతిరేకంగా ఇన్‌స్టా వేదికగా వీడియో చేశారు. ఎవరూ కూడా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయవద్దని సూచించారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎన్నో కుటుంబాలు బలి అయిపోయాయని.. అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని సలహా ఇచ్చారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా అలాంటి యాప్స్ ను ప్రమోట్ చేయవద్దని సురేఖ వాణి కోరారు. ఈ వీడియోను సురేఖ వాణి ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కు ట్యాగ్ చేశారు.

# ప్రభాస్ రిలేషన్ షిప్ సీక్రెట్ రివీల్.. ఆమెతోనేనా ?





తెలుగు చిత్ర పరిశ్రమలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే ముందు గుర్తొచ్చే పేరు రెబల్ స్టార్ ప్రభాస్. ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఈ హీరో ఎప్పుడు పెళ్లి చేసుకుంటారా అని ఆయన ఫ్యామిలితో పాటు ఫ్యాన్స్ సైతం ఎంతగానో ఎదురు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ప్రభాస్ స్టార్ హీరోయిన్ అనుష్కతో రిలేషన్ షిప్ లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. అయితే ఇంత వరకు ప్రభాస్ కానీ, అనుష్క కానీ ఎవరు స్పందించలేదు.కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రభాస్ ఓ అమ్మాయిని ముద్దు పెట్టుకుంటున్న ఫోటోలు హల్ చల్ చేస్తున్నాయి. సాధారణంగా పర్సనల్ లైఫ్ లో ఇంట్రోవర్ట్ లాగా ఉండే ప్రభాస్.. పలు కార్యక్రమాల్లో, ఇంటర్వ్యూ లలో సైతం ఎక్కువగా సిగ్గు పడుతూ అమ్మాయిలకు దూరంగా ఉంటూ ఉంటారు. ప్రభాస్ తన ఫ్రెండ్స్ ను, ఫ్యాన్స్ ను ఎలా చూసుకుంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అలాంటిది ప్రభాస్ ముద్దు కోవడం ఏంటి ? ఇంతకీ ఎవరు ఆ అమ్మాయి అని నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు.

అయితే వైరల్ అవుతున్న ఫోటోలు ఇప్పటివి కాదని పాత ఫోటోలు అని అర్థం అవుతోంది. అది బాహుబలి సినిమా సమయంలో ఫోటో అని క్లారిటీ ఇస్తున్నారు. ఆ ఫోటోలో ఉన్న అమ్మాయి తమన్నా బెస్ట్ ఫ్రెండ్ , మేకప్ ఆర్టిస్ట్ బిల్లి మానిక్ అని చెబుతున్నారు. ప్రభాస్ తన ఫ్రెండ్స్ తో ఎలా క్లోజ్ గా ఉంటారో తెలిసిందే.. ఈ క్రమంలోనే ఆమెతో సరదాగా అలా ఫోటో దిగినట్టు తెలుస్తోంది. దాంతో ప్రభాస్ రిలేషన్ షిప్ న్యూస్ కి ఇప్పుడు చెక్ పడినట్లు అయ్యింది.మరోవైపు ఫుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న ప్రభాస్.. నెక్స్ట్ సినిమాలు లైనప్ చూస్తే అందరూ ఆశ్చర్యపోవడం ఖాయం అనే చెప్పాలి. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ప్రెజెంట్ ఓ పక్క రాజాసాబ్ సినిమా రిలీజ్ కి రెడీ అవుతున్న నేపథ్యంలో.. బ్యాలెన్స్ షూట్ కూడా కంప్లీట్ చేయాలనే బిజీగా గడుపుతున్నారు. మరో పక్క తన డేట్స్ ని హను రాఘవపూడి డైరెక్షన్ లో చేస్తున్న ఫౌజీ సినిమాకి కూడా కేటాయిస్తున్నారు."5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడా"ఈ సినిమాలో మాళవిక మోహనన్ తో పాటు.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సంజయ్ దత్, మురళి శర్మ, అనుపమ్ ఖేర్ లు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.



# మీరు వర్జినా అని అడిగిన నెటిజన్..మైండ్ బ్లోయింగ్ అన్సర్ ఇచ్చిన స్టార్ హీరోయిన్

సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా నేరుగా అభిమానులతో ముచ్చటిస్తోన్న సంగతి తెలిసిందే. తమ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సెలబ్రిటీలు సమాధానం ఇస్తుంటారు. అయితే ఇక్కడ కూడా వారికి వేధింపులు తప్పడం లేదు. తాజాగా ఓ హీరోయిన్ అభిమానులతో ముచ్చటించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకుంది. అయితే ఆ హీరోయిన్‌కు ఓ నెటిజన్ నుంచి ఊహించని ప్రశ్న ఎదురైంది. మీరు వర్జినా అని నేరుగా ఎహీరోయిన్‌ను ప్రశ్నించాడు. నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఏమాత్రం తడబడకుండా సమాధానం ఇచ్చింది సదరు బ్యూటీ. ఆ హీరోయిన్ ఇచ్చిన సమాధానంతో నెటిజన్ దెబ్బకు నోరు మూసేశాడు. నెటిజన్‌కు షాకిచ్చిన హీరోయిన్ మరెవరో కాదు మాళవిక మోహనన్.మాళవిక మోహనన్ క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.తమిళ ఇండస్ట్రీలో మాళవిక మోహనన్ ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కుమార్తె. మాళవిక మోహనన్ 2013లో మలయాళ చిత్రం "పట్టం పోల్" ద్వారా సినీ ఎంట్రీ ఇచ్చింది.తమిళంతో పాటు, మలయాళం, తెలుగు ,హిందీ చిత్ర పరిశ్రమలలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఆ తర్వాత ఆమె "ది గ్రేట్ ఫాదర్", "పేట్ట", "మాస్టర్" వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది.5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడాఆమె తన నటనకు గాను అనేక అవార్డులను అందుకుంది.మాళవిక మోహనన్ తెలుగులో "హీరో" అనే చిత్రంలో నటించింది. ఆమె ప్రభాస్ హీరోగా నటిస్తున్న "రాజా డీలక్స్" సినిమాలో కూడా నటిస్తోంది.ఇక తన అందాలను ఆరబోస్తూ అభిమానులకు కిక్ ఇస్తుంది. మాళవిక మోహనన్ తన అందచందాలతో మాయ చేస్తుంది.వరుస సినిమా ఆఫర్స్‌లతో ఫుల్ జోరులో ఉన్న ఈ బ్యూటీ ఫొటో షూట్‌లో రచ్చ చేస్తుంది.మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విశేషాలతో పాటు, తాను నటిస్తోన్న సినిమా అప్డేట్స్ కూడా అందిస్తుంటుంది. తాజాగా ఈ భామ తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ నెటిజన్ ఆమెను ఎవరూ ఊహించని విధంగా ప్రశ్నించాడు.మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని క్వశ్చన్ చేశాడు. దానికి మాళవిక..

ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండంటూ ఆ నెటిజన్‌కు కౌంటరిచ్చింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ట్వీట్ వైరల్ అవుతోంది.

# జూనియర్ ఎన్టీఆర్‌తో పోటీకి వెళ్లొద్దని హెచ్చరించిన రజినీకాంత్



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా వార్ 2 చేస్తున్నారు. పాన్ ఇండియా సినిమా అనేకన్నా నేరుగా హిందీలో మల్టీస్టారర్ చేస్తున్నాడని చెప్పొచ్చు. హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్న ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకుడు. భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 14వ తేదీన విడుదల చేయాలని ముందే నిర్ణయించుకున్నారు. అయితే షూటింగ్ లో హృతిక్ కాళ్లకు గాయాలు కావడంతోపాటు కొన్ని సన్నివేశాల చిత్రీకరణ కూడా పూర్తికాకపోవడంతో ఆ తేదీన సినిమా రావడం అనుమాన మేన ంటున్నారు.వారితో మాట్లాడి మాత్రమే ముందుకు వెళ్లండిఇదే తేదీకి సూపర్ స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా లోకేష్ కగనరాజ్ దర్శకత్వంలో చేస్తున్న కూలీ సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన రెండు కీలక సన్నివేశాలతోపాటు ఓ పాట చిత్రీకరణ మాత్రమే మిగిలింది. మిగతా అంతా పూర్తయిపోయింది. రజినీకాంత్ జైలర్ 2 సినిమాకు ఏప్రిల్ నెల నుంచి కాల్షీట్లు ఇచ్చేశారు. అక్కినేని నాగార్జున ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ సినిమాను 14వ తేదీన విడుదల చేయాలనుకుంటుండగా నిర్మాతలను రజినీకాంత్ హెచ్చరించారు. జూనియర్ ఎన్టీఆర్ తో పోటీకి వెళ్లవద్దని చెప్పారు. అంతేకాదు.. అన్నీ చూసుకొని, వార్ 2 యూనిట్ తో మాట్లాడుకొని మాత్రమే విడుదల చేయాలని, ఆ తేదీకి వారు రాకపోతేనే సినిమాను విడుదల చేయమని సలహా ఇచ్చారు.అనుకున్న తేదీకి రావడం చాలా కష్టం

అయితే ముందుగా అనుకున్న ఆగస్టు 14వ తేదీకి వార్2 విడుదలయ్యే అవకాశాలు కనపడటంలేదు. హృతిక్ రోషన్ కాళ్లకు దెబ్బలు తగలడంతో షూటింగ్ వాయిదా వేశారు. దీంతో ఇతర నటీనటుల కాల్షీట్లు కూడా దెబ్బతింటాయి. దీంతో ఇదే తేదీకి కూలీ సినిమా రావడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీంతోపాటు పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన ఓజీ సినిమా కూడా ఈ తేదీకి రావడానికి ప్రయత్నాలు చేస్తోందికానీ షూటింగ్ ఇంకా 50 శాతం జరగాల్సి ఉంది. పవన్ కాల్షీట్లు ఇస్తేనే ఆ సినిమా 14వ తేదీన విడుదలవుతుంది. లేదంటే చివరగా కూలీ ఒక్కదానికే అవకాశం ఉంది.

# స్టార్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఇంట తీవ్ర విషాదం.



ప్రముఖ సీనియర్ నటుడు, చిత్ర నిర్మాత దేబ్ ముఖర్జీ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన వయస్సు 83 ఏళ్లు. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఈరోజు ముఖర్జీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో బాలీవుడ్‌లో విషాదం నెలకొంది. దేబ్ ముఖర్జీ మృతి పట్ల బాలీవుడ్ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. ముఖర్జీ అంత్యక్రియలు ఈ రోజు సాయంత్రం ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో నిర్వహించనున్నారు.కుటుంబ నేపథ్యం..దేబ్ ముఖర్జీకి రెండు పెళ్లిళ్లు కాగా.. రెండో భార్య సంతానమే ప్రముఖ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ. ఇక హీరోయిన్లు కాజోల్, రాణి ముఖర్జీలు ఆయనకు మేన కోడళ్లు వరుస అవుతారు.1960, 70 లలో దేబ్ ముఖర్జీ అనేక చిత్రాలలో నటించారు. ఏక్ బార్ మూస్కురా దో, జో జీతా వోహి సికందర్, లాల్ పత్తర్ వంటి చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చాయి. అధికార్, సికిందర్, అన్సూబాన్ గయే ఫూల్, దో ఆంఖేన్, అభినేత్రి, బాటన్ బాటన్ మే, కమినీ, గుడ్డునీ వంటి చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. బాలీవుడ్ సినిమా రంగానికి ఆయన చేసిన సేవలతో పాటు ముంబై సాంస్కృతిక రంగంలో కూడా దేబ్ ముఖర్జీ ముఖ్య పాత్ర పోషించారు.

# 5 గురు హీరోయిన్లతో ఎఫైర్ నడిపిన తెలుగు స్టార్ హీరో, చివరకు కూతురు కూడా



సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి, వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకరిని వివాహం చేసుకున్నా వారే.

మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు. అయితే వారికి ఏమాత్రం తీసిపోని హీరో సౌత్‌లో ఉన్నారనే విషయం మీకు తెలుసా. ఆయన మరెవరో కాదు లోక నాయకుడు కమల్ హాసన్. తమిళ, తెలుగు ఇండస్ట్రీలో స్టార్ హీరోగా వెలిగిన కమల్ హాసన్.. తన యవ్వనంలో చాలామందితో రిలేషన్ సాగించారనే రూమర్స్ ఉన్నాయి. 1970లోనే చాలామంది భామలతో కమల్ హాసన్ డేటింగ్ చేశారు.కమల్ కెరీర్ తొలినాళ్లలో మొదట నటి శ్రీవిద్యతో ప్రేమాయణం కొనసాగించారు. అతని కంటే రెండేళ్లు పెద్దదైన శ్రీవిద్యతో కమల్ హాసన్ చాలా సినిమాల్లో నటించారు.వీరి మధ్య రిలేషన్ చాలా సంవత్సరాలు సాగింది. కమల్ హాసన్ గారు మొదటి భార్య వాణీ గణపతి.

# గ్లామర్ డోస్ పెంచిన మెగా కోడలు..ఎద అందాలతో రచ్చ



హీరోయిన్ లావణ్య త్రిపాఠి గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన పనిలేదు. 'అందాల రాక్షసి' సినిమాతో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా పరిచయమైంది. తన తొలి సినిమాతోనే అందర్నీ ఆకట్టుకుంది లావణ్య త్రిపాఠి. ప్రస్తుతం ఉన్న యంగ్ హీరోలందరితోనూ లావణ్య త్రిపాఠి నటించింది. అందానికి అందం, టాలెంట్‌కు రెండూ ఉన్నా అమ్మడకు మాత్రం సరైన సక్సెస్ రాలేదు. ఫ్లాప్‌లు మీద ఫ్లాప్‌లు వెంటాడాయి. దీంతో రేసులో బాగా వెనుక పడిపోయింది. ఇదే సమయంలో మెగా హీరో ప్రేమాయణం సాగించి వార్తల్లో నిలిచింది.మెగా హీరో వరుణ్ తేజ్‌ను లావణ్య త్రిపాఠి ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఇద్దరి కలిసి రెండు సినిమాల్లో నటించారు. "మిస్టర్", "అంతరిక్షం" సినిమాల్లో వీరిద్దరు జంటగా కనిపించారు. ఆ సమయంలో ఏర్పడిన పరిచియం ప్రేమగా మారింది. లావణ్య త్రిపాఠితో ప్రేమాయణం సాగించిన వరుణ్ తేజ్.. తమ ప్రేమను పెళ్లి వరకు తీసుకువెళ్లాడు. వీరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించడంతో. లావణ్య త్రిపాఠి మెగా ఇంటికి కోడలుగా వెళ్లింది.2023 నవంబర్ 1న వీరిద్దరు ఒకటయ్యారు.పెళ్లి తర్వాత వరుణ్ తన సినిమాలతో బిజీగా మారాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656